RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 24 డిసెంబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:172



**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి )** మాజీ ప్రధానమంత్రి, 'భారతరత్న' స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ నివాసంలో ఆ మహనీయుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

# మేడారం జాతర

## అన్ని సౌకర్యాలతో అత్యంత వైభవంగానిర్వహిస్తాం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



వార్తా 2 లో





తెలంగాణాలో అక్రిడేషన్ల
జీవో నెంబర్ 252 విడుదల చేసిన
మంత్రి గౌరవనీయులైన శ్రీ
పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి
ధన్యవాదాలు.

ప్రజాపాలనలో ప్రజాప్రభుత్వంలో నిజమైన
జర్నలిస్టులకు న్యాయం జరిగేలా
గౌరవనీయులైన ముఖ్యమంత్రి
శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి న్యాయకత్వంలో
సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి
శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గారు తనదైన
ముద్ర వేసారు.





DR. A. Srinivas Vanjari
Journalist,
Goshamahal Congress

ప్రజాబలం

24 డిసెంబర్ 2025 బుధవారం

# ట్రెండింగ్ లో సేవ్ ఆరావళి

కేంద్రం ఇచ్చిన సిఫార్సులను సుప్రీంకోర్టు ఆమోదించిన తరువాత 'సేవ్ అరావళి' ప్రచారం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. కేంద్రం నిర్ణయం, సుప్రీంకోర్టు తీర్పు పర్యావరణ వేత్తలను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ క్రమంలో తాజాగా నిర్ణయాలు.. ఆరావళికి డెత్ వారెంట్ అంటూ కొందరు పేర్కొంటున్నారు. అయితే, కేంద్రం ఏం నిర్ణయం తీసుకుంది.. సుప్రీంకోర్టు ఏమని ఆమోదించింది.. ఆరావళికి వచ్చే ముప్పు ఏమిటి.. సేవ్ ఆరావళి ప్రచారం సోషల్ మీడియాలో ఎందుకు ట్రెండ్ అవుతోంది.. ఢిల్లీ చుట్టూ ఉన్న ఆరావళి పర్వతాల దగ్గర మైనింగ్ కి అనుమతి ఇవ్వడంతో ప్రారంభమైన రగడ తీవ్రస్థాయికి చేరింది. కంపెనీల లాభం కోసమే ఇలా ఆరావళి పర్వతాల నిర్వచనమే మార్చేశారని ప్రతిపక్షాలు నేతలు, పర్యావరణవేత్తలు ఆందోళనకి దిగారు. కేంద్రం మాత్రం 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న వాటిని పర్వతాలు అనరని.. అసలు ఆరావళి జోలికి తాము వెళ్లడం లేదని వాదిస్తోంది. దీంతో రాజకీయ రగడకి తోడు.. పర్యావరణ కోణంలోనూఆందోళనలకి తావిస్తోంది.మన దేశంలో అత్యంత పురాతనమైన పర్యతశ్రేణి ఆరావళి. ఇది 250 కోట్ల ఏళ్ల క్రితం నాటివని చెప్తారు. గుజరాత్ నుంచి రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ వరకు ఈ పర్వతాలు విస్తరించగా.. అసలు ఇతర ప్రాంతాల నుంచి ఢిల్లీకి ఇసుక తుఫాన్లు.. ధూళి వగైరా రాకుండా పెట్టని కోటలా కాపాడుతున్నాయంటారు. అసలు ఎడారులు థార్ నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా అడ్డుపడింది కూడా ఈ పర్వతాలే. ఈ పర్వతాలలో అరుదైన ఖనిజాలు ఉన్నాయి. ప్రపంచంలో ఏ పర్వతాల్లోనైనా అరుదైన జీవ జాతులు నిక్షేపాలు ఉంటాయ్. వాటి కోసం అన్వేషణలో భాగంగా ఈ సంపద అంతా నాశనం చేస్తున్నారు.ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం 100 మీటర్ల కంటే ఎత్తు తక్కువ ఉన్న ఏ కొండలనైనా మైనింగ్ చేసుకోవచ్చంటూ.. మౌంటైన్.. అంటే పర్వతాలకు కొత్త నిర్వచనం ఇచ్చింది. దీంతో మైనింగ్ కంపెనీలకు ఆరావళిలో దారి దొరికినట్లైంది. దీనిపైనే పీపుల్ ఫర్ ఆరావళీస్ అనే స్వచ్ఛంద సంస్థ ఆందోళనకి దిగింది.ఇప్పటికే అక్రమ తవ్వకాలు, అభివృద్ధి పేరిట సాగుతున్న కట్టడాలతో? హరియానా, రాజస్థాన్‌లోని చార్ఖీ దాద్రి, భీవానీ జిల్లాల్లో ఆరావళి పర్వతాలు ధ్వంసమయ్యాయి. జీవ వైవిధ్యం నాశనమైంది. పరిస్థితి మరింత దిగజారితే ఉత్తర భారతంలో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ఆరావళిలో గనుల తవ్వకాలను సుప్రీంకోర్టు గతంలో నిషేధించినా, అక్రమ కార్యకలాపాలు మాత్రం ఆగలేదు. ఇప్పుడు పర్వతాలకు కొత్త నిర్వచనం ఇవ్వడంతో ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్ ముప్పు పొంచి ఉంది. అదే జరిగితే, ఢిల్లీ వరకు థార్ ఎడారి విస్తరించే ప్రమాదముంది. గాలి నాణ్యత మరింత దెబ్బతింటుంది. అనారోగ్య సమస్యలు పెరిగిపోతాయని 'పీపుల్ ఫర్ ఆరావళీస్' హెచ్చరిస్తోంది.ఈ ఏడాది జూన్ 5న స్వయంగా మోదీనే ఆరావళి గ్రీన్ ప్రాజెక్ట్ ప్రారంభించగా.. ఇప్పుడిలా అసలు పర్వతాలంటే ఏంటంటూ కొత్త డెఫినిషన్ ఇవ్వడమే విమర్శలకు తావిస్తోంది. కేంద్రం మాత్రం ప్రతిపక్షాల ఆందోళనను తప్పుబడుతోంది. తాజా నిబంధనల వల్ల పర్వతాలకు ఎలాంటి ముప్పు వాటిల్లదని స్పష్టం చేసింది. కొత్త నిబంధనలతో 90 శాతం పర్వతాలు సురక్షితంగా ఉంచుతామని భరోసా ఇస్తూ.. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు, మార్గదర్శకాలకు అనుగుణంగానే పర్వత ప్రాంతాల రక్షణ జరుగుతోందని ప్రకటించింది. ఆరావళి ప్రాంతంలో అక్రమ మైనింగ్‌ను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పని చేస్తామంటోంది కేంద్రం.భారత దేశంలో పురాతనమైన ఆరావళి పర్వత శ్రేణి గుజరాత్ నుంచి రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ వరకు విస్తరించి ఉంది. ఈ పర్వతాలు దేశ చారిత్ర, భౌగోళిక శాస్త్రంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. సుమారు 700 కిలోమీటర్ల పొడవున పర్వత శ్రేణి విస్తరించి ఉంది. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా 2024లో ఒక విషయం చెప్పింది. ఆరావళిలోని తక్కువ ఎత్తు ఉండే పర్వతాలు.. థార్ ఎడారి నుంచి వచ్చే ధూళి, ఇసుకను అడ్డుకోవడంలో సహజ కవచంగా పనిచేస్తోందని తెలిపింది. ఇది ఢిల్లీ ? ఎన్సీఆర్ ప్రాంతంతో సహా బహుళ రాష్ట్రాలకు భూగర్భ జల రీఛార్జ్, గొప్ప జీవవైవిధ్యాన్ని నిలబెట్టేందుకు సహాయపడుతుంది. కొంతకాలంగా ఆరావళి పర్వతాలపై ఖనిజాలకోసం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అందువల్ల క్రమంగా కొండలు తరిగిపోతున్నాయి. పర్యావరణం దారితప్పుతోంది.. ఈ పర్వతాలు తరిగిపోతూ ఉంటే చలిగాలులు ముందుగానే ఇండియాలోకి వచ్చేస్తాయి. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ పర్వతాల్లో 100 మీటర్ల కంటే (328 అడుగులు) తక్కువ ఎత్తు ఉన్న ప్రాంతాల్లో మైనింగ్ జరుపుకోవచ్చునని అనుమతి ఇచ్చింది. కేంద్రం తీరుపై పర్యావరణ వేత్తల నుంచి, పలు పార్టీల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి100మీటర్లలోపు ఉన్న వాటిని ఆరావళి పర్వతాలుగా చెప్పలేమని, పర్వతం అనేది 100 మీటర్ల కంటే ఎత్తే ఉంటుందనీ,.. అందువల్ల తాము పర్మిషన్ ఇచ్చింది పర్వతాల్ని తొలిచేందుకు కాదని కేంద్రం పేర్కొంది. స్థానిక భూభాగాల నుండి కనీసం 100 మీటర్ల ఎత్తులో ఉన్న కొండలు లేదా ఒకదానికొకటి 500 మీటర్లలోపు ఉన్నటువంటి కొండల సమూహాలు మాత్రమే ఇప్పుడు ఆరావళి శ్రేణిలో భాగంగా గుర్తించబడతాయని కేంద్రం పర్యావరణ మంత్రిత్వ శాఖ పేర్కొంది.సుప్రీంకోర్టు నిర్ణయం తరువాత పురాతన పర్వత వ్యవస్థల్లో ఒకటైన ఆరావళి కొండలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. సుప్రీం తీరుపై పర్యావరణ వేత్తలు, నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో 'సేవ్ ఆరవళి' హ్యాష్‌ట్యాగ్‌తో ఆరావళిని రక్షించాలని సోషల్ మీడియా వేదికగా నిపుణులు, పర్యావరణ కార్యకర్తలు పిలుపునిస్తున్నారు.. అంతేకాదు.. ఆరావళిని టేప్ కొలతలు లేదా ఎత్తు ద్వారా మాత్రమే అంచనా వేయలేము. దాని పర్యావరణ ప్రాముఖ్యత ద్వారా దానిని అంచనా వేయాలని గెహ్లాట్ అన్నారు.

# మేడారం జాతర అన్ని సౌకార్యాలతో అత్యంత వైభవంగా నిర్వహిస్తాం : పొంగులేటీ శ్రీనివాస్‌రెడ్డి









2026 జనవరి 28 నుండి 31 తేదీ వరకు జరిగే మేడారం జాతర ఏర్పాట్లును జనవరి మొదటి వారం లోపు పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని సౌకర్యాలతో జాతర అత్యంత వైభవంగా నిర్వహిస్తాం పొంగులేటీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారంనాడు వరంగల్ జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సహచర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఎంపీ బలరాం నాయక్ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి మరియు ఉన్నతాధికారులతో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీసమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలను దర్శించుకొని, పూజలు నిర్వహించడం జరిగింది. ధర్మం కోసం ప్రాణత్యాగం చేసి నెలకొరిగిన వీరుల చైతన్యం, పోరాట, త్యాగానికి ప్రతీకలైన శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర భవిష్యత్ తరాలకు గుర్తుండేలా మేడారంలో జరుగుతున్న శాశ్వత అభివృద్ధి పనులను ప్రాంగణం అంతటా కలియ తిరుగుతూ సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద పక్కా నిర్మాణాలు, గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి, భక్తులకు సులభ దర్శన ఏర్పాట్లు, సాండ్ స్టోన్ బొమ్మల లిపి చిత్రాలు, ఆలయ ఫ్లోరింగ్ పనులు, ఆలయ ప్రహరీలో చెక్కిన వాటి రూపాలు వంటి పనులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది.

వీటితోపాటు చిలుకలగుట్ట రోడ్డు, స్తూపం, ఆర్.టి.సి. బస్ స్టేషన్ వద్ద జరుగుతున్నఅభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది. విస్తృత రహదారులు పాదచారుల మార్గాలు, శాశ్వత తాగునీటి సరఫరా, భక్తుల కోసం శాశ్వత షెడ్లు, విశ్రాంతి మండపాలను పరిశీలించి కన్నెపల్లి, జంపన్నవాగు వద్ద పనులు వివరాలను అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది.

అనంతరం సంబంధిత అధికారులతో, గుత్తేదారులతో కలిసి జాతర అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేయడం జరిగింది. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణ పనులు , రాతి నిర్మాణ పనులు , సివిల్ వర్క్స్ , గద్దెల చుట్టూ గ్రిల్స్ , ప్రాకారం బయటి వైపు సీసీ రోడ్ల పనులు డిసెంబర్ 31వ తేదీ లోపు, ఇతర పనులు జనవరి 5వ తేదీ లోపు పూర్తి పూర్తిచేయాలని సంబంధిత అధికారులను గుత్తేదారులను ఆదేశించడం జరిగింది .

వందల ఏండ్ల ఆచార, సాంప్రదాయానికి, ఆదివాసుల అస్తిత్వానికి ప్రతీకైనా మేడారం జాతర పనులు అత్యంత నాణ్యత విలువలతో, నిర్మాణంలో చిన్న చిన్న లోపాలకు కూడా తావు ఇవ్వకుండా శరవేగంగా జరుగుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడారం జాతర శాశ్వత అభివృద్ధి పనులు ముఖ్యంగా గిరిజనుల విశ్వాసాలు, నమ్మకాలు, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా చేస్తున్న రాతి నిర్మాణాలకు సంబంధించిన పనులు కాబట్టి అత్యంత జాగ్రత్తగా కొన్నిశతాబ్దాల వరకు చెక్కుచెదరకుండా.. తరతరాలు నిలిచేలా అభివృద్ధి పనులు చేస్తున్నాం.

# స్పష్టమైన విధివిధానాలతో ముందుకెళ్తున్నాం: సిఎం రేవంత్



ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్ డిసెంబర్ 23 : ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిందని.. రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం.. ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో అన్ని విభాగాల కార్యదర్శులతో సిఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సమావేశానికి సిఎస్ రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ పాలసీలు లేవని అన్నారు. అందువల్ల అనేక సమస్యలు వచ్చాయని పేర్కొన్నారు. ముఖ్యమైన విభాగాలకు పాలసీలు తీసుకొచ్చామని తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశామని అన్నారు. రా(ష్టాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ప్రణాళికలు రూపొందిస్తున్నామని సిఎం తెలిపారు. స్పష్టమైన విధి విధానాలతో ముందుకెళ్తున్నామని.. గొప్ప కార్యాచరణ అమలుకు అధికారుల సహకారం ఉండాలని అన్నారు. అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని సూచించారు. ప్రతి నెల కార్యదర్శుల పని తీరుపై సిఎస్ సమీక్ష నిర్వహిస్తారని.. ప్రతి నెల కార్యదర్శులు.. సిఎస్‌కు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రతి 3 నెలలకోసారి కార్యదర్శుల పని తీరుపై తానే స్వయంగా సమీక్షిస్తానని అన్నారు. అధికారులు సమన్వయం చేసుకొని పని చేయడం కీలకమని.. అభివృద్ధి విషయంలో సమన్వయం కోసం మెకానిజం ఉండాలని తెలిపారు.

# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు 27వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదునీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్ డిసెంబర్ 23 పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు గత ప్రభుత్వం 27వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు..బిఆర్ఎస్ నాయకులు దూర్మార్గంగా బరితేగించి అబద్ధాలు చెప్తున్నారు.పాలమూరు ప్రాజెక్ట్ కోసం రెండేళ్లలో 7వేల కోట్లు ఖర్చు చేసాం.పాలమూరు ప్రాజెక్ట్ కోసం ఏ అనుమతులు లేవు.. కేసీఆర్ అబద్ధాలు చెప్పారు.45 టీఎంసీ కి ఒప్పుకున్నారు అనేది అవాస్తవం... హరీష్ తెలివితో మాయమాటలు చెప్తున్నారు.హరీష్ రావు విచిత్ర, వికారం మాటలను ఖండిస్తున్నాం.కేసీఆర్ ప్రభుత్వానికి పాలమూరు కట్టాలని లేదు.2020లో సెంట్రల్ కు పంపిన నీటి వాటాల పంపకాల్లో పాలమూరు, ఎస్ఎల్బిసి, డిండికి నీళ్లు అడుగలేదు.పదేళ్లలో బిఆర్ఎస్ తెలంగాణ ప్రజలను మోసం చేసింది.1.83 లక్షల కోట్లు ఇరిగేషన్ కు ఖర్చు బిఆర్ఎస్ పాలనలో ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కట్టిన ప్రాజెక్టలతోనే నీళ్లను పంపిణి చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పేరుతో ఏపీ నీటి దోపిడీకి కేసీఆర్ సహకరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పనులను నిలిపివేశాం.వచ్చే మూడేళ్లలో ఎస్ఎల్బిసి ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని హామీ ఇస్తున్న.మా ప్రభుత్వంలో పాలమూరు కు ఖర్చుచేసిన 7వేల కోట్ల లెక్కలు చెప్తం.హరీష్ రావు కమిషన్లు అంటున్నారు... మీ అలవాట్లు మాకు లేవు.ఏదో అద్భుతాలు చేసినట్లు కేసీఆర్ ఫ్యామిలీ వ్యాఖ్యలు ఉంటాయి.అసెంబ్లీ లో నిబంధనల ప్రకారం నడుస్తుంది.పిపిటికి అవకాశం ఆంధ్రా వాళ్లకు కాంట్రాక్టులు ఇచ్చామని చెప్తారా? అని ప్రశ్నించారు.

## ఓటరు జాబితా సవరణ,మ్యాపింగ్ సమర్థవంతంగా నిర్వహించాలి ,జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

:జగిత్యాల జిల్లా నియోజకవర్గ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను నూతన ఓటర్ జాబితాలలో జనవరి 13 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్.వి ఎల్ ఆర్ గార్డెన్ లో జగిత్యాల నియోజకవర్గం ఓటర్ జాబితా మ్యాపింగ్ అవగాహన సదస్సులో పాల్గొని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రాబోయే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎలక్టర్ మ్యాపింగ్‌ను సమర్థవంతంగా చేపట్టాలని, ఓటరు జాబితాల్లో ఉన్న డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను జాగ్రత్తగా గుర్తించి సరిచేయాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అంత్యంత ప్రధాన్యతగా పరిగణించాలని, నిర్ధేశిత గడువు లోగా అన్ని దశలను పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యంగా బ్లర్ ఫోటోలు ఉన్న ఓటరు ఎంట్రీలు, ఒకే వ్యక్తికి సంబంధించిన సమానమైన వివరాలతో ఉన్న డూప్లికేట్ ఎంట్రీలను తప్పనిసరిగా పరిశీలించి సవరణలు చేపట్టాలని, బిఎల్ వో లకు, ఎమ్మార్వోలకు, డిటి లకు, సూపర్ వైజర్లకు ఓటరు జాబితా పూర్తిగా తప్పులు లేకుండా సమర్థవంతంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, ఎమ్మార్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ 2025 వార్షిక నివేదిక వెల్లడి





**రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 23 ( ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుల స్నేహపూర్వక విధానం , పోలీసుల పారదర్శక పనితీరు విధానం వలన ప్రజలలో పోలీసులపై విశ్వాసం పెరిగింది. జిల్లాలో గ్రామస్థాయిలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారి (వి పి ఓ) వ్యవస్థ బలోపేతం చేసి శాంతిభద్రతల పర్యవేక్షణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి విద్యార్థినీ,విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడంతో పాటుగా జిల్లాలో అవగాహనా ర్యాలీలు నిర్వహించడంతో పాటుగా 2ఖ రన్ నిర్వహించడం జరిగింది. 2025 సంవత్సరంలో మహిళా రక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతూ జిల్లా షీ టీం విద్యసంస్థలలో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమాల ద్వారా మహిళల్లో,విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరిగింది. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు సైతం పూర్తి స్థాయిలో పోలీస్ సేవలు విస్తరించాలనే ఉద్దేశ్యంతో జిల్లా పోలీస్ కార్యాలయంలోగ్రీవెన్స్ డే, మెసేజ్ యువర్ ఎస్పీ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. వీటి ద్వారా బాధితులు,ఫిర్యాదుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా పోలీస్ అధికారులను సంప్రదిస్తున్నారు. బాధితులకు సత్వర న్యాయం చేకూరడంతో పాటూ పోలీస్ శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగింది. 2025 సంవత్సరంలో జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామపంచాయితి ఎన్నికలు విజయవంతం చేయడం జరిగింది. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం నేరాలు (14.03 ) గణనీయంగా తగ్గడం జరిగింది. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య 13.94 తగ్గడం జరిగింది. రోడ్ సేఫ్టీ / అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం:- విద్యార్థులు,వాహనదారులను ప్రధానంగా లక్ష్యంగా చేసుకుని రోడ్డు భద్రతపై క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. అలాగే, అన్ని శాఖల సమన్వయంతో జిల్లా స్థాయి రోడ్డు భద్రత అవగాహన సమావేశం కూడా నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతీ పోలీస్ స్టేషన్ ప్రమాదాల నివారణకు వాహనాల వేగాన్ని తగ్గించడానికి ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో సైన్ బోర్డ్స్, రబ్బర్ (స్ట్రిప్స్ ,అప్రోచ్ రోడ్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. షీ టీమ్ , భరోసా సిబ్బంది పాఠశాలలు, కళాశాలలు మరియు మహిళలు పనిచేసే ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వలన బాధితులు ముందుకు వచ్చి సంబంధిత నిందితులపై ఫిర్యాదులు చేయడంతో, ఈ సంవత్సరంలో కేసుల సంఖ్య పెరిగింది. ప్రాపర్టీ రికవరీ: 2024లో 428 ప్రాపర్టీ కేసులు నమోదు కాగా, వాటిలో 273 కేసులు ఛేధించి రూ.4853205=00 విలువైన ఆస్తి రికవరీ చేయడం జరిగింది. రికవరీ శాతం(31.58 ). 2025 సంవత్సరంలో 339 ప్రాపర్టీ కేసులు నమోదు కాగా, వాటిలో 144 కేసులు ఛేధించి రూ. 39,53,137=00 విలువైన ఆస్తి రికవరీ చేయడం జరిగింది. రికవరీ శాతం(31.27 ). సి ఈ ఐ ఆర్:- జిల్లాలో వివిధ సందర్భాలలో దొంగిలించబడిన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ సిఈఐఆర్ అప్లికేషన్ ద్వార ఈసంవత్సరం 799 మొబైల్ ఫోన్స్ గుర్తించి 611 ఫోన్స్ బాధితులకు అప్పజెప్పడం జరిగింది. ఇప్పటివరకు జిల్లాలో 2218 ఫోన్స్ బాధితులకు అప్పజెప్పడం జరిగింది. 83 ఫోన్స్ రికవరీతో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం జరిగింది. సైబర్ నేరాలు: - అమాయక ప్రజలనే లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్న నిందితులపై జిల్లా సైబర్ బృందం అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ చాకచక్యంగా దర్యాప్తు చేపట్టింది. ఫలితంగా మహారాష్ట్ర, బీహార్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, ఢిల్లీ తదితర రాష్ట్రాలలో నిందితులను అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయడం జరిగింది. కన్విక్షన్స్:- సమాజంలో నేరాలకు పాల్పడిన ఎవరూ శిక్షల నుండి తప్పించుకోవద్దని, పోలీసు శాఖ, ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణలు చేపట్టి, పటిష్టమైన న్యాయ నిరూపణ ద్వారా ఈ సంవత్సరం 95 కేసులలో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడం జరిగింది. 3 హత్య కేసులలో నిందితులకు జీవితకాల శిక్ష విధించడం జరిగింది. లోక్ అదాలత్:- 2024 సంవత్సరంలో క్లూస్ టీమ్ 175 కేసులకు గానూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 32 కేసులను ఛేధించి నేరస్తులను అరెస్ట్ చేయడం జరిగింది. 2025 సంవత్సరంలో క్లూస్ టీమ్ 104 కేసులకు గానూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 14 కేసులను ఛేధించి నేరస్తులను అరెస్ట్ చేయడం జరిగింది. మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ (మీ్జణ) సహాయంతో 27,599 మందిని తనిఖీ చేయడం జరిగింది. లైవ్ స్కానర్ సహాయంతో 796 మంది అనుమానిత వ్యక్తులను, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన 41 మందిని మరియు 757 మంది నేరస్తుల ఫింగర్ ప్రింట్స్ తీసుకుని తనిఖీ చేయడం జరిగింది. కోర్ట్ వర్టికల్: పెండింగ్ నాన్-బెయిలబుల్ వారంట్లు 388 ఎగ్జిక్యూట్ చేయడం జరిగింది. రౌడీ షీట్స్: జిల్లాలో తరుచు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై మొత్తంగా 121 రౌడీ షీట్లు అమలులో ఉన్నాయి. పీడీ యాక్ట్: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా పరిధిలో 2025 సంవత్సరంలో 04 పీడీ యాక్టులు నమోదు చేయడం జరిగింది. డయల్-100:- కాల్ ద్వారా జిల్లాలో ఏ ప్రాంతంనుండైనా నేర సమాచారం అందుకున్న 5 నిమిషాల వ్యవధిలో బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించడం జరుగుతుంది. గల్ఫ్ ఛీటింగ్ కేసులు: - గల్ఫ్ కు పంపిస్తానని మోసం చేసిన 38 కేసులు నమోదు చేసి 28 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. అంతే కాకుండా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి మొబైల్ నెంబర్ ను క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం చేసి గల్ఫ్ ఏజెంట్లను సంప్రదించే ముందు వారి సమాచారం కోసం ఇన్స్పెక్టర్ నెంబర్ ను సంప్రదించాల్సిందిగా అవగాహన కల్పించడం జరిగింది. అక్రమ వడ్డీ: అధిక వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై 12 కేసులు నమోదు చేయడం జరిగింది.(12 కేసుల్లో నిందితులకు 1,80,000/- ) జరిమానా విధించడం జరిగింది. పీడీఎస్ రైస్: పీడీఎస్ రైస్ అక్రమ రవాణాపై 55 కేసులు నమోదు చేసి 76 మందిని అరెస్ట్ చేసి 438 క్వింటాళ్ళ పీడీఎస్ రైస్ ను సీజ్ చేయడం జరిగింది. గేమింగ్ యాక్ట్/ జూదం: గేమింగ్ యాక్ట్/ జూదంలో 44 కేసుల్లో 249 మందిపై కేసులు నమోదు చేసి రూ=4,88,060/- సీజ్ చేయడం జరిగింది. 2025 సంవత్సరంలో గంజాయి నిందితులపై 02 హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయడం జరిగింది. మాదకద్రవ్య వ్యతిరేక క్లబ్‌లు :- మాదకద్రవ్యాల నివారణే లక్ష్యంగా జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం జరిగింది. వీటితో పాటు పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. డ్రగ్ టెస్ట్ విత్ యూరిన్ కిట్, అనుమానిత వ్యక్తుల వద్ద, గతంలో గంజాయి కేసులలో ఉన్న నిందుతుల వద్ద గంజాయి నమూనాలు గుర్తించడానికి జిల్లాలో డ్రగ్ టెస్ట్ విత్ యూరిన్ కిట్ , అన్ని పోలీస్ స్టేషన్ లలో అందుబాటులోకి తీసుకువచ్చి విస్తృతంగా టెస్ట్ లు నిర్వహించడం జరిగింది. 5 కె రన్ , 2కె ర్యాలీ ఫర్ యూత్:- మాదకద్రవ్యాల రహిత రాజన్న సిరిసిల్ల జిల్లాగా మార్చేందుకు పాఠశాల, కళాశాల విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు 5కే రన్ 2కే ర్యాలీ నిర్వహించడం. ఆపరేషన్ ముస్కాన్ మరియు ఆపరేషన్ స్మైల్: - జిల్లాకు వచ్చి పోయే వాహనాలను గుర్తించడానికి జిల్లా సరిహద్దుల్లో హై రెసుల్యూషన్ ఆటోమేటిక్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. షీ టీమ్:- రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్ విద్యా సంస్థలు, బస్టాండ్ లు, మహిళలు పని చేసే ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో నిరంతరం పోకిరీలపై నిఘా ఉంచుతూ మహిళా చట్టాలపై వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మీ కోసం:ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు సైబర్ సెక్యూరిటీ, షీ టీమ్, రోడ్ సేఫ్టీ, గంజాయి, ఆన్లైన్ చీటింగ్లు, గుట్కా, జూదం మరియు మహిళల భద్రత, కమ్యూనిటీ పోలీసింగ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గ్రీవెన్స్ డే , మెసేజ్ యువర్ ఎస్పీ: ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడానికి గ్రీవెన్స్ డే, మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రజల వద్ద నుండి 924 ఫిర్యాదులు స్వీకరించి చట్ట ప్రకారం న్యాయం చేయడం జరిగింది. హెల్త్ క్యాంప్: జిల్లాలో నిరంతరం విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకూడదని మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి జిల్లాలోని పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. రక్తదాన శిబిరం: రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 450 మంది పోలీసులు, యువకులు పాల్గొని రక్తదానం చేశారు. కమ్యూనిటి పోలీసింగ్ :శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఆపదలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడడం పోలీస్ శాఖ కర్తవ్యమని భావించి వరదల్లో చిక్కుకున్న ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాం. జిల్లాలో ఈ సంవత్సరం భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న సుమారు 38 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. భారీ వర్షాలు, వరదల కారణంగా గంభీరావుపేట మండలం నర్మాల లోని ఎగువ మానేరు జలాశయం వద్ద పశువుల కాపర్లు చిక్కుకపోగా వెంటనే స్పందించి, సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణ సహాయక చర్యలు చేపట్టడం జరిగింది. వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్రోన్ల ద్వారా ఆహార పదార్థాలు చేరవేసి, ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా 8 మందిని సురక్షితంగా రక్షించాము. అదే విధంగా గంభీరావుపేట మండలం లింగన్నపేట, మల్లారెడ్డిపేట గ్రామాలలో వరదల్లో చిక్కుకున్న ఇద్దరు వ్యక్తులను ఎన్ డి ఆర్ ఎఫ్ , ఎస్ డి ఆర్ ఎఫ్, బృందాలతో సహాయక చర్యలు చేపట్టి వారిని సురక్షితంగా రక్షించడం జరిగింది. గ్రామపంచాయతి ఎన్నికలు మూడు విడుతలో జరుగగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్సిడెంట్ ఫ్రీ అండ్ ఫెయిర్ గా అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు సుమారు 900 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేసి విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు జాబ్ మేళా నిర్వహిస్తాము. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి, ఆరోగ్య పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన మందులను అందజేస్తాము. జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు మద్దతుగా ప్రధాన కూడళ్లలో మరియు జిల్లా సరిహద్దుల్లో ాచీ= /సీసీటీవీ కెమెరాల సంఖ్యను పెంచుతూ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటాం. అదనంగా, వాహన తనిఖీలు నిర్వహించే పోలీసు సిబ్బందికి బాడీ వోర్న్ కెమెరాలు అందించి, పారదర్శకతను పెంచడంతో పాటు అనూహ్య సంఘటనలను నివారించే చర్యలు చేపడుతాము. జిల్లాను మాదక ద్రవ్యరహితంగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, గంజాయి సేవించే వారిని గుర్తించి, కౌన్సెలింగ్ కార్యక్రమాల ద్వారా మార్గనిర్దేశం చేస్తూ, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము. దొంగతనాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లాలో నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తున్నాం. అన్ని కోణాల నుంచి కేసులను సమగ్రంగా దర్యాప్తు చేసి, కేసులను ఛేదిస్తూ, 100 శాతం రికవరీ సాధిస్తాం. సాంకేతికతను వినియోగిస్తూ సైబర్ నేరాలు, క్లూస్ టీమ్‌లు సిసి టిఎన్ఎస్ పై పోలీసు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, దర్యాప్తులను వేగవంతం చేసి నేరాలపై పూర్తి స్థాయిలో నియంత్రణ సాధిస్తాం. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగింది. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించి, ఆర్ అండ్ బి, మున్సిపాలిటీలు, సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడుతాము. 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, స్నేహపూర్వక పోలీసు విధానాన్ని అవలంబిస్తూ, రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో, పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణ కోసం అనుక్షణం పనిచేస్తామని తెలుపుతూ జిల్లా ప్రజలకు మా యొక్క నూతన సంవత్సర శుభాకాంక్షలు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### సిరిసిల్ల మహాత్మాజ్యోతి బాపులే విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ

### ఘనంగా క్రిస్మస్ వేడుకలకు హాజరైన





**రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ - 23 (ప్రజాబలం ప్రతినిధి)**విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే విద్యాలయంలో ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో 6వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండాలని సూచించారు. ఘనంగా క్రిస్మస్ వేడుకలుముందస్తు క్రిస్మస్ వేడుకలు సిరిసిల్లలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల పట్టణం బీవై నగర్ లోని బేతెస్థ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ సెలబ్రేషన్స్, విందు వేడుకలు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, పలు చర్చిల ఫాదర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

## మాతృ మరణాలకు అడ్డుకట్టకు కఠిన చర్యలు జిల్లా వైద్యాధికారి డా. ఉమా గౌరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 23:**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లాలో ఇటీవల నమోదైన మూడు (3) మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మాతృ మరణాలకు గల కారణాలపై సమగ్రంగా విశ్లేషణ జరిపి, సంబంధిత గాజులరామారం ఖ్రూఎజ, నారపల్లి ాఎజ, చర్లపల్లి ఖ్రూఎజ పరిధిలోని మెడికల్ ఆఫీసర్లు మరియు సిబ్బందితో విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమా గౌరి మాట్లాడుతూ, గర్భిణీ క్ష్మలను నమోదు చేసే దశలోనే హై రిస్క్ గర్భధారణ కేసులను ముందుగా గుర్తించి, తగిన బర్త్ ప్లానింగ్ చేసి, నిరంతర ఫాలోఅప్ నిర్వహిస్తే మాతృ మరణాలను నివారించవచ్చని తెలిపారు. ఈ విషయంలో వైద్య సిబ్బంది అందరూ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యం వహించినట్లయితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశానికి హాజరైన వారు: డా. ఉమా గౌరి - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి,డా. మాధవిలత - గైనకాలజిస్ట్ (++ఎ, మల్కాజ్‌గిరి),ప్రోగ్రాం అధికారులు డా. గీత (మాత-శిశు సంరక్షణ), డా. సత్యవతి, డా. లావణ్య,ణతీ. కౌశిక్,వసంత డిప్యూటీ డెమో, సునంద - సెక్షన్ ఇంచార్జి,సంబంధిత కేసులకు చెందిన డాక్టర్లు, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు మరియు ఆశా కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కళాశాలకు ట్రాక్టర్ మంజూరు.

## అధ్యాపకులకుఅందజేసిన ఎమ్మెల్యే

వనపర్తి జిల్లా కు సంబంధించిన బిఎస్సి అగ్రికల్చర్ పెద్దగూడెంలోని కళాశాలలో విద్యార్థుల సాంకేతిక విద్యాభ్యాసం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్ను మంగళవారం వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి కళాశాల అధ్యాపకులకు అందజేశారు. నాలుగు సంవత్సరాలుగా కొనసాగే అగ్రికల్చర్ బీఎస్సీ కోరుచు నందు పెద్దగూడెం కళాశాలలో 336 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని ఇందుకు సంబంధించి సాంకేతికపరమైన విద్యాభ్యాసం కోసం ట్రాక్టర్ ను ప్రభుత్వం కళాశాలకు మంజూరు చేసినట్లు వారు పేర్కొన్నారు. మంజూరైన ఈ ట్రాక్టర్ ను ఎమ్మెల్యే మేఘారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి కి అందజేశారు. కార్యక్రమంలో డిసిఓ శ్రీవేణి, ఏటీపీ స్వాతి, టీచింగ్ ఫ్యాకల్టీ సంధ్య రెండవ, నాలుగవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతల్లో ఆనందం లేదెందుకంటే

విజయవాడ, డిసెంబర్ 23, తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ ఎన్నికల హీట్ మొదలయింది. వచ్చే ఏడాది నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. అందులో వైసీపీకి చెందిన మూడు, టీడీపీకి చెందిన ఒక స్థానం ఖాళీ అవుతుంది. టీడీపీకి చెందిన సానా సతీష్ తో పాటు వైసీపికి చెందిన పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డితో పాటు పరిమళ్ నత్వానీ పదవీ కాలం పూర్తి కావస్తుంది. అయితే ఇదే ఇప్పుడు టీడీపీ అధిష్టానినకి తలనొప్పిగా మారింది. టీడీపీకి చెందిన సానా సతీష్ కు మరోసారి రెన్యువల్ చేయాల్సి ఉంటుంది. ఆయన పూర్తి కాలం పదవిలో లేకపోవడంతో మరొక అవకాశం ఇవ్వాలని ఇప్పటికే నాయకత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఆ ఒక్కటీ మాత్రం సానా సతీష్ కు తిరిగి దక్కనుంది.ఖాళీ అవుతున్న నాలుగు స్థానాల్లో ఖచ్చితంగా కూటమి గెలుచుకుంటుంది. అందుకే ఈ సారి ఈ పదవులకు పోటీ ఎక్కువగా ఉందని సమాచారం. ఇక మిగిలేది మూడు మాత్రమే. ఈ మూడింటిలో టీడీపీకి దక్కేది ఒక్కటేనని తెలుస్తోంది. ఎందుకంటే పరిమళ్ నత్వానీ స్థానంలో బీజేపీ నేత ఒకరిని పోటీకి దింపేందుకు ఇప్పటికే ఒప్పందం కుదిరినట్లు సమాచారం. రాష్ట్రంలో బీజేపీ నేతకు ఈ అవకాశం ఇస్తారా? లేక జాతీయ స్థాయిలో మరొకరికి ఇస్తారా? అన్నది మత్రం తేలకపోయినా మూడింటిలో ఒక్కటి మాత్రం కమలం ఖాతాలో పడుతుంది. చంద్రబాబు నాయుడు కూడా ఇటీవల ఢిల్లీ పర్యటనలో వచ్చే ఏడాది ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానంలో మిత్రపక్షమైన బీజేపీకి ఇస్తామని చెప్పి వచ్చినట్లు కూడా హస్తిన నుంచి వినిపిస్తున్న టాక్.ఇక మరొకటి జనసేనకు ఖచ్చితంగా ఈ సారి రాజ్యసభ అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. జనసేనకు ఇప్పటి వరకూ రాజ్యసభలో అవకాశం కలగలేదు. అయితే ఖాళీ అవుతున్న నాలుగు స్థానాల్లో ఒకటి ఇస్తామని చంద్రబాబు పవన్ కల్యాణ్ కు ఎప్పుడో మాట ఇచ్చినట్లు అంటున్నారు. జనసేన నుంచి అభ్యర్థి ముందుగానే ఖరారయినట్లు తెలుస్తోంది. లింగమనేని రమేష్ ను జనసేన నుంచి పోటీ చేయించి రాజ్యసభకు పంపాలని నిర్ణయించారు. చంద్రబాబు కూడా ఇందుకు అంగీకరించడంతో అది జనసేన ఖాతాలో పడినట్లే మిగిలిన ఒక్క సీటు కోసం పార్టీలో తీవ్రమైన పోటీ ఉంది. అనేక మంది ఆశావహులున్నారు. అయితే చంద్రబాబు చివరికి ఎవరి పేరును నిర్ణయిస్తారన్నది మాత్రం ఉత్కంఠ రేపుతుంది.

# క్వాంటం వ్యాలీ కొత్త దిశ

విజయవాడ, డిసెంబర్ 23, అమరావతి ఇక కేవలం రాజధాని మాత్రమే కాదు. రానున్న కాలంలో దేశానికి దిశ చూపే టెక్నాలజీ కేంద్రంగా మారేందుకు అడుగులు వేస్తోంది. క్వాంటం టెక్నాలజీ వంటి అత్యాధునిక రంగంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, పరిశోధనలు, ఉద్యోగాల కల్పన.. ఆల్ ఇన్ వన్ కాన్సెప్ట్ అమరావతి నుంచే ప్రారంభం కానుంది. తాజాగా క్వాంటం వ్యాలీకి నిధులు విడుదల చేయడంతో ఈ దిశగా ప్రభుత్వ సంకల్పం మరోసారి స్పష్టమైంది. 'ఉద్యోగాలే ఉద్యోగాలు' అన్న నినాదం కాగితాలకే పరిమితం కాకుండా, గ్రౌండ్ పై కనిపించే దశకు చేరుతోంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సీఆర్డీయే 65వ అథారిటీ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలు అమరావతి భవిష్యత్తుకు మైలురాయిగా నిలుస్తున్నాయి.క్వాంటం వ్యాలీకి సంబంధించిన ప్రత్యేక భవనాల నిర్మాణానికి టెండర్లు ఖరారు కావడం, అదనంగా మరిన్ని భవనాల నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించడం అన్నీ కలిపి అమరావతిని టెక్నాలజీ మ్యాప్‌లో మరో మెట్టు ఎక్కిస్తున్నాయి.ప్రపంచం వేగంగా మారుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, డేటా అనలిటిక్స్‌తో పాటు ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ దేశాల భవిష్యత్తును నిర్ణయించే రంగంగా మారింది. కంప్యూటింగ్ శక్తిని విప్లవాత్మకంగా మార్చే ఈ టెక్నాలజీలో ముందడుగు వేయడం అంటే భవిష్యత్తును ముందే అందుకోవడమే. ఆ అవకాశాన్ని అమరావతి సొంతం చేసుకుంటోంది.

క్వాంటం వ్యాలీ లక్ష్యం ఒక్క పరిశోధన కేంద్రం మాత్రమే కాదు. ఇది ఒక పూర్తి ఎకోసిస్టమ్. రీసెర్చ్ ల్యాబ్స్, స్టార్టప్ ఇన్క్యుబేషన్, ఇండస్ట్రీ భాగస్వామ్యం, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్స్.. అన్నీ కలిసి పనిచేసే వ్యవస్థ. దీనివల్ల నేరుగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని ప్రభుత్వ అంచనా.సీఆర్డీయే సమావేశంలో తీసుకున్న ప్రధాన నిర్ణయాల్లో ఒకటి.. క్వాంటం వ్యాలీలో ఎక్విప్‌మెంట్ కోసం ప్రత్యేక భవనం నిర్మించడం. సుమారు 43,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 103.96 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ భవనానికి టెండర్లు పిలిచి ఒ1ను ఖరారు చేశారు. ఇది రెండు ఎకరాల విస్తీర్ణంలో, టెక్నికల్ నిపుణుల డిజైన్ ప్రకారం నిర్మించనున్నారు. ఈ భవనం సాధారణ కార్యాలయంగా కాదు. అత్యాధునిక క్వాంటం పరికరాలు, సెన్సిటివ్ ఎక్విప్‌మెంట్, పరిశోధనల కోసం అవసరమైన ప్రత్యేక వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్మించనున్నారు. టెంపరేచర్ కంట్రోల్, వైబ్రేషన్ ఫ్రీ ఫ్లోర్స్, సెక్యూరిటీ అన్నీ కలిపి ప్లాన్ చేసినవిక్వాంటం వ్యాలీలో మరో రెండు భవనాల నిర్మాణాన్ని కూడా వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా, టైమ్‌లైన్‌కు కట్టుబడి ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. "డిజైన్ దశలోనే ఆలస్యం చేయొద్దు. పనులు మొదలైతే ఆగకూడదు" అన్నది ముఖ్యమంత్రి స్పష్టం చేసిన దిశ. ఈ రెండు భవనాలు రీసెర్చ్ టీమ్స్, స్టార్టప్స్, గ్లోబల్ కంపెనీలకు అవసరమైన ఆఫీస్, ల్యాబ్ స్పేస్‌గా ఉపయోగపడనున్నాయి. అంటే, క్వాంటం వ్యాలీ ప్రారంభ దశ నుంచే కార్యకలాపాలు గట్టిగా మొదలయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు.క్వాంటం వ్యాలీ వల్ల ఉద్యోగాలు ఎలా వస్తాయి? అన్న ప్రశ్న సహజం. ఇది కేవలం ఒక ప్రభుత్వ ప్రాజెక్ట్ కాదు. ఇది ఒక మల్టీ-లేయర్ ఎకోసిస్టమ్. మొదటి దశలో నిర్మాణ పనుల ద్వారానే వందల మంది కార్మికులకు ఉపాధి. ఇంజినీర్లు, టెక్నికల్ సిబ్బంది, సపోర్ట్ స్టాఫ్? అందరూ అవసరం.రెండో దశలో పరిశోధన కేంద్రాలు ప్రారంభమవుతాయి. ఫిజిక్స్, మ్యాథ్స్, కంప్యూటర్ సైన్స్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న యువతకు రీసెర్చ్ అసిస్టెంట్స్, సైంటిస్ట్స్, ల్యాబ్ టెక్నీషియన్లుగా అవకాశాలు. మూడో దశలో స్టార్టప్స్. క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం సెక్యూరిటీ, క్వాంటం సెన్సార్స్ వంటి రంగాల్లో స్టార్టప్స్ రావడం ద్వారా సాఫ్ట్‌వేర్ డెవలపర్స్, డేటా సైంటిస్ట్స్, హార్డ్‌వేర్ ఇంజినీర్లకు భారీగా ఉద్యోగాలు. నాలుగో దశలో గ్లోబల్ కంపెనీలు. ఒకసారి ఎకోసిస్టమ్ ఏర్పడితే, పెద్ద కంపెనీలు అమరావతిని తమ ఆర్అండ్‌డీ హబ్‌గా ఎంచుకునే అవకాశం ఉంది. అప్పుడు ఉద్యోగాల సంఖ్య వేలల్లోకి వెళు
_ందిఇప్పటివరకు ఐటీ అంటే బెంగళూరు, హైదరాబాద్ అన్న భావన ఉండేది. క్వాంటం వ్యాలీతో అమరావతి కూడా ఆ లిస్టులో చేరనుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ యువతకు ఇది గోల్డెన్ ఛాన్స్. బయట రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి తగ్గే అవకాశం ఉంది. ఇక్కడే చదువు, ఇక్కడే పరిశోధన, ఇక్కడే ఉద్యోగం?అన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కాలేజీలతో లింకేజ్ ఏర్పడితే, స్టూడెంట్స్‌కు ఇంటర్న్‌షిప్స్, ప్రాజెక్ట్ వర్క్స్, ప్లేస్‌మెంట్స్? అన్నీ కలిపి ప్లాట్‌ఫామ్‌గా క్వాంటం వ్యాలీ మారుతుంది. అమరావతి బ్రాండ్ బలపడేలా క్వాంటం వ్యాలీ కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు. ఇది అమరావతి బ్రాండ్‌ను గ్లోబల్ మ్యాప్‌పై నిలబెట్టే ప్రయత్నం. ఇప్పటివరకు అమరావతి అంటే పరిపాలనా రాజధాని అనే గుర్తింపు. ఇకపై టెక్నాలజీ రాజధానిగా కూడా గుర్తింపు పొందే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇది ఇతర రంగాలకు కూడా ఊతమిస్తుంది. హౌసింగ్, రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్? అన్ని రంగాల్లో ఉద్యోగాలు పెరిగితే నగరంలో ఆర్థిక చక్రం వేగం పెరుగుతుంది. స్పష్టమైన విజన్ సీఆర్డీయే సమావేశంలో కనిపించింది.

# ఏపీలో కమలం సరికొత్త స్ట్రాటజీస్..!

విశాఖపట్టణం, డిసెంబర్ 23, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు..దేశం మొత్తం బీజేపీ పాలిత రాష్ట్రాలుగా ఉండాలనేది కమలనాథుల కల. ఈ ఎజెండాతోనే 2014లో మోదీ పీఎ అయినప్పటి నుంచి..అయితే సొంతంగా..లేకపోతే కూటమి పక్షాలతో కలిపి ఒక్కో రాష్ట్రంలో జెండా పాతుతూ వస్తోంది బీజేపీ. అయితే ఏపీకి వచ్చేసరికి బీజేపీ డిఫరెంట్ సినారియోను ఫేస్ చేస్తోంది.కూటమిలో భాగంగా ఉంది. కేంద్రంలో జనసేన, టీడీపీ మద్దతు కీలకమైంది. అయినా నవ్యాంధ్రలో సొంతంగా బలపడాలనే ఆకాంక్షను మాత్రం వదిలిపెట్టడం లేదు కమలం పార్టీ లీడర్లు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్నట్లుగా అధికారం ఉండగానే పార్టీని బలోపేతం చేసుకునే ప్లాన్‌లో ఉన్నారట. జాతీయ నాయకత్వం డైరెక్షన్స్ ప్రకారం అడుగులు ముందుకు వేస్తున్నారు ఏపీ బీజేపీ నేతలుగత ఎన్నికల్లో ఏపీలో బీజేపీ ఎనిమిది ఎమ్మెల్యే, మూడు ఎంపీ స్థానాలను గెలుచుకుంది. ఇక ఒక ఎమ్మెల్సీ పదవితో పాటు కొన్ని నామినేటెడ్ పోస్టులను ఆ పార్టీకి కూటమి పొత్తులో దక్కాయి. అలాగే రెండు రాజ్యసభ సీట్లు సొంతం చేసుకుంది. అయితే బీజేపీకి దక్కిన సీట్లు, నామినేటెడ్ పదవులు..పొత్తు వల్లనే అన్నది కమలనాథులతో పాటు ప్రజలందరికీ తెలిసిన ఓపెన్ సీక్రెట్.బీజేపీ 2014లో టీడీపీతో కలిసి 4 ఎంపీ, 4 ఎమ్మెల్యే సీట్లను గెలుచుకుంది. 2019లో సింగిల్‌గా పోటీ చేసే సరికి ఓటు షేర్ ఒక్క శాతం కంటే పెద్దగా రాలేదు. 2024లో మళ్లీ పొత్తుతో కమలం మరోసారి సత్తా చాటింది. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్నా..ఏపీలో కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అయినా..ఏపీలో బీజేపీకి పట్టున్న ప్రాంతం ఏదంటే టక్కున సమాధానం చెప్పలేని పరిస్థితి. అర్బన్ ఏరియాల్లో బీజేపీ పట్ల జనం సానుభూతితో ఉండటం కామనే. కానీ రూరల్ ఏరియాలో మాత్రం అంతంత మాత్రమే. అయితే పట్టణ ప్రాంతాల్లో బీజేపీ బలాన్ని మరింత పెంచుకునేందుకు సరికొత్త వ్యూహాన్ని తెరమీదకు తెచ్చారు కమలనాథులు.బీజేపీ సీనియర్ నేత దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి వేడుకలను పెద్దఎత్తున నిర్వహించి.. విద్యావంతులను, పట్టణ ప్రాంత వాసులను తమవైపు తిప్పుకోవాలని చూస్తోందట. దీంతో వాజ్ పేయ్ శత జయంతి పేరిట యాత్ర అనంతపురం నుంచి ప్రారంభమైంది. శ్రీకాకుళం నుంచి విజయనగరం, విశాఖ దాకా సాగనుంది. గోదావరి జిల్లాలు, కృష్ణా గుంటూరులో కూడా ఈ యాత్ర నిర్వహించి 25న అమరావతిలో భారీ బహిరంగ సభతో ముగిస్తారట.వాజ్ పేయ్ పాలన, పనిలో పనిగా మోదీ అడ్మినిస్ట్రేషన్‌ను వివరిస్తూ జనం మద్దతు కూడగట్టే వ్యూహరచన చేస్తోందట బీజేపీ. దీనికి కేంద్రమంత్రులను బీజేపీకి చెందిన ఇతర రాష్ట్రాల సీఎంలను తీసుకొస్తున్నారు. అలాగే బీజేపీ నేషనల్ లీడర్లను కూడా ఏపీకి రప్పిస్తూ ఇప్పుడు మోదీ నాయకత్వంలో, అంతకు ముందు వాజ్ పేయ్ పాలనలో దేశానికి జరిగిన అభివృద్ధి ఏంటి.? తీసుకొచ్చిన సంస్కరణలేంటి.? అన్నదానిపై వివరించే ప్రయత్నం చేస్తున్నారుత్వరలో ఏపీలో జరగబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే బీజేపీ తనదైన పావులు కదుపుతూ..కార్యాచరణను రూపొందిస్తోందట. ఎక్కువ సీట్లను తాము తీసుకోవడం ద్వారా గ్రౌండ్ లెవల్‌లో బలపడితే అది 2029 ఎన్నికలకు ప్లస్ పాయింట్ అవుతుందని లెక్కలు వేసుకుంటుంది. అప్పుడు కనీసం 20 సీట్ల దాకా పొత్తులో భాగంగా గెలుస్తామనేది కమలనాథుల అంచనా అంటున్నారుదీనికి తోడు ఈ మధ్యే ఏపీ బీజేపీ ఎంపీల మీట్‌లో ప్రధాని మోదీ చేసిన దిశానిర్దేశం కూడా పనిచేస్తుందని అంటున్నారు. ఏపీలో వైసీపీపై ఎటాక్ స్టార్ట్ చేయాలని మోదీ సూచించినట్లు చెబుతున్నారు. దీంతో వైసీపీ ఓటు బ్యాంకును తమవైపునకు తిప్పుకోవాలనేది బీజేపీ స్కెచ్ అన్న టాక్ వినిపిస్తోంది. ఏపీలో బలపడేందుకు బీజేపీ వేస్తున్న మాస్టర్ ప్లాన్స్ ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి మరి

## మైనర్ బాలికపై అత్యాచారం ,నిందితుడూ మైనరే

పామర్రు మొవ్వ (మ) పెదసనగల్లు గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారం జరిగింది. ఐదు సంవత్సరాల మైనర్ బాలికని బలవంతంగా 13 సంవత్సరాలు మైనర్ బాలుడు అత్యాచారం చేసాడు. సోమవారం సాయంత్రం సమయంలో కేక్ ఇస్తాను అని చెప్పి ఇంట్లోకి తీసుకెళ్లి బలవంతంగా లైంగిక దాడి చేసాడు. మంగళవారం ఉదయం పాప నొప్పిగా ఉందని ఏడుస్తూ ఉండడంతో తల్లిదండ్రులు గమనించారు. కూచిపూడి హాస్పిటల్ కు తీసుకెళ్లి చూపించగా చికిత్స చేసిన వైద్యుడికి అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. సదరు సమాచారం ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# భారీగా పెరిగిన కోడిగ్రుడ్డు ధర



విజయవాడ, డిసెంబర్ 23, నాన్‌వెజ్ ప్రియులకు ఇది బ్యాడ్‌న్యూస్ అనే చెప్పవచ్చు. ఇప్పటికే కోడి గుడ్ల ధరలు పెరుగుతోండగా.. దానితో పాటు చికెన్ ధరలు కూడా భగ్గుమంటున్నాయి. త్వరలో క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి లాంటి ప్రధాన పండుగలు వస్తుండటంతో వివిధ ప్రాంతాలకు కోళ్ల సరఫరా పెరిగిపోయింది. దీంతో డిమాండ్ కారణంగా చికెన్ ధరలు పెరిగిపోతున్నాయి. దాణా ఖర్చులు పెరుగడంతో కోళ్ల ఫామ్స్ నిర్వహణ కూడా యజమానులకు కష్టంగా మారిపోయింది. దీంతో ధరల పెరుగుదలకు ఇది కూడా ఒక కారణంగా చెబుతున్నారు. గుడ్లు, చికెన్ ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల ఇంటి ఖర్చు పెరుగుతోంది. దీంతో పండుగ వేళ సామాన్యులకు భారం తప్పడం లేదు. మరికొన్ని రోజుల పాటు ధరలు ఇలాగే కొనసాగే అవకాశముందని తెలుస్తోంది.నెల క్రిందట గుడ్డు ధర రూ.5 ఉండగా.. ఇప్పుడు ఏకంగా రూ.3 పెరిగి రూ.8కి చేరుకుంది. హోల్‌సెల్ మార్కెట్లో రూ.7.50గా ఉండగా.. రిటైలర్లు రూ.8కి విక్రయిస్తున్నారు. ఇక నాటుకోడి గుడ్డు ధర రూ.15 పలుకుతోంది. ఇక వీటితో పాటు చికెన్ ధరలు కూడా అమాంతం పెరిగాయి. నెలలోనే రూ.100 మేర కేజీ చికెన్ ధర పెరిగింది. నెల క్రితం రూ.190 నుంచి రూ.200 మధ్య కేజీ చికెన్ ధర కొనసాగింది. ఈ నెల ప్రారంభంలో రూ.230 వరకు చేరుకోగా.. ఆదివారం నాటికి రూ.290కి చేరుకుంది. దీంతో నెల రోజుల్లో రూ.100 మేర చికెన్ ధర పెరిగినట్లయింది. పండుగల సీజన్ కావడంతో చికెన్‌కు ఫుల్ డిమాండ్ పెరగడం, డిమాండ్‌కు తగ్గట్లు కోళ్ల ఫామ్స్ నుంచి కోళ్లు రాకపోవడంతో ధరలు పెంచుతున్నారు.ఇక కోళ్లకు వేసే దాణా ఖర్చులు కూడా భారీగా పెరిగాయి. అలాగే ఇతర ఖర్చులు కూడా పెరగడంతో చికెన్ ధరలు పెంచాల్సి వస్తోందని యజమానులు చెబుతున్నారు. అసలే త్వరలో పండుగల సీజన్ వస్తుండటంతో చికెన్ ఎక్కువగా తింటూ ఉంటారు. ఈ సమయంలో రేట్లు పెరగడం సామాన్యులకు భారం కానుందని చెప్పవచ్చు. మరో నెల రోజుల పాటు పరిస్థితి ఇలాగే ఉంటుందని, ఆ తర్వాత ధరలు తగ్గే అవకాశం ఉంటుందని పౌల్ట్రీ ఎక్స్‌పర్ట్ చెబుతున్నారు.ప్రస్తుతం ఒక్క కోడిగుడ్డు రికార్డు స్థాయిలో రూ. 8కి చేరింది. ఇక హోల్‌సేల్ మార్కెట్లోనే ఒక్కో గుడ్డు ధర రూ.7.30 పలుకుతుండటం విశేషం. గతంలో ఒక ట్రే (30 గుడ్లు) రూ.160 నుంచి రూ.170 వరకు లభించేవి. కానీ, ప్రస్తుతం అది రూ.210 నుంచి రూ. 220కి చేరింది. కోడిగుడ్డు ధరలు ఈ స్థాయికి చేరుకోవడం పౌల్ట్రీ ఇండస్ట్రీ చరిత్రలోనే తొలిసారి అని చెబుతున్నారు. అయితే, ధరలు ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం డిమాండ్ కు తగిన ఉత్పత్తి లేకపోవడమే. ఇక నాటు కోడి గుడ్ల విషయానికి వస్తే ఒక్కో గుడ్డు ధర రూ.15 వరకు పలుకుతోంది.గతంలో తెలుగు రాష్ట్రాల్లో రోజుకు సుమారు 8కోట్ల గుడ్లు ఉత్పత్తి అయ్యేవి. అయితే, కోళ్ల ఫారాల నిర్వహణ ఖర్చులు తడిసి మోపెడవుతున్న నేపథ్యంలో చాలా మంది పౌల్ట్రీ యాజమానులు ఈ రంగానికి దూరమవుతున్నారు. కోళ్లకు పెట్టే దాణా, మక్కలు, సోయా, చేపపొట్టు వంటి ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల చిన్న, మధ్యతరహా రైతులు కోళ్ల ఫారాలను మూసివేస్తున్న పరిస్థితి. గతంలో కోల్డ్ స్టోరేజీల్లో దాదాపు 20కోట్ల గుడ్లు నిల్వ ఉండేవని, ప్రస్తుతం ఆ నిల్వలు పూర్తిగా తగ్గిపోయాయని వ్యాపారులు చెబుతున్నారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మరికొద్దిరోజులు కోడిగుడ్డు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు. కోళ్ల దాణాపై సబ్సిడీ ఇవ్వడం లేదా ఉత్పత్తిని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తప్ప ధరలు అదుపులోకి వచ్చే సూచనలు కనిపించడం లేదు.

# వన్ స్టాప్ సొల్యూషన్ యాప్

నెల్లూరు, డిసెంబర్ 23, ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలు తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పురమిత్ర పేరుతో కూటమి ప్రభుత్వం ఓ యాప్‌ను గతంలో అందుబాటులోకి తెచ్చింది. తాజాగా ఈ యాప్‌లో పలు మార్పులు చేశారు. ఇక నుంచి ప్రజలు సమస్యలు మరింత త్వరగా పరిష్కారం కానున్నాయి.ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ఏపీ ప్రభుత్వం పురమిత్ర యాప్‌ను గతంలో తీసుకొచ్చింది. ఈ యాప్‌ని ఇన్‌స్టాల్ చేసుకుని ప్రజలు ఫొటోలతో సహా తమ సమస్యను అప్‌లోడ్ చేయవచ్చు. ప్రభుత్వ వీలైనంత త్వరగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు.అధికారులు సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నారు. అయితే తాజాగా ఈ యాప్‌కి సంబంధించి ఏపీ ప్రభుత్వం పలు కీలక మార్పులు చేసింది. ఒక ప్రాంతంలో ఒకే అంశంపై ఐదుకిపైగా ఫిర్యాదులు వస్తే మున్సిపల్ కమిషనర్ల లాగిన్‌లో ఆరెంజ్ కలర్ హాట్‌స్పాట్లుగా కనిపిస్తాయి. వీటిని పరిష్కరించడానికి అధికారులు తమ క్షేత్రస్థాయి పర్యటనల్లో హై ప్రయారిటీ ఇవ్వాల్సి ఉంటుంది.ఒక సమస్యపై ఏదైనా ప్రాంతంలో ఐదుకిపైగా ఫిర్యాదులు వస్తే అవి కమిషనర్ల దృష్టికి ఆటోమేటిక్‌గా వెళ్తాయి. కమిషనర్ల లాగిన్స్‌లో అవి హాట్‌స్పాట్లుగా కనిపించడం వల్ల వెంటనే చర్యలు తీసుకోవడానికి వీలుంటుంది. నగరపాలక, మున్సిపల్, నగర పంచాయితీల కమిషనర్ల లాగిన్స్‌లో ఈ కొత్త మార్పు కనిపించనుంది.ఇలా ఒకే సమస్యపై ఐదు మందికిపైగా ఫిర్యాదు చేసినప్పుడు అది హాట్‌స్పాట్‌గా యాప్‌లో కనిపించడం వల్ల అక్కడ సమస్య తీవ్రంగా ఉందని అధికారులకు అర్థమవుతుంది. దీని వల్ల అధికారులు వెంటనే అప్రమత్తమై ప్రత్యేక దృష్టి పెట్టవచ్చు. దీని వల్ల ప్రజల సమస్యకు కూడా వెంటనే పరిష్కారం లభిస్తుంది.అంతేకాకుండా అధికారులందరూ కలిసి సమస్యను పరిష్కరించడానికి ఇది ఉపయోగపడుతుంది. అలాగే అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి ఈ సమస్యను పరిష్కరించాలి. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించినట్లు యాప్‌లో ఫొటోలు అప్‌లోడ్ చేయాలి. స్ట్రీట్ లైట్స్, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్య, కుక్కలు, దోమల బెడద వంటి సమస్యలను కమిషనర్ల స్థాయిలోనే పరిష్కరించాలి.

# వైసీపీలో కోల్డ్ వార్...

కర్నూలు, డిసెంబర్ 23, 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి వైసీపీ డిఫరెంట్ సిచ్యువేషన్స్‌ను ఫేస్ చేస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో అంతా తామేనని.. ముందుండి నడిచిన నేతలంతా సైలెంట్ అయిపోయారు. మాజీ మంత్రులు, కీలక పదవులు చేపట్టిన నేతలు..ఓడిపోగానే సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. చాలా నియోజకవర్గాలకు ఇంచార్జ్‌లు కూడా లేని పరిస్థితి. ఇప్పుడిప్పుడే నియోజకవర్గ ఇంచార్జ్‌లను నియమించడం..ఇంచార్జ్‌లు యాక్టీవ్‌గా లేని నియోజకవర్గాల్లో మరొకరికి బాధ్యతలు అప్పగించడం వంటి డెసిషన్ తీసుకుంటున్నారు వైసీపీ అధినేత జగన్.ఈ క్రమంలో పార్టీ యాక్టివిటీ..ముందుండి నడిపించే నాయకులు లేక జిల్లాల్లో క్యాడర్ నిరాశలో ఉందన్నది వైసీపీ వర్గాల టాక్. చాలా నియోజకవర్గాల్లో వైసీపీ క్యాడర్, లీడర్లు సైలెంట్ మోడ్‌లోనే ఉన్న పరిస్థితి. కానీ కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం ఇప్పటినుంచే టికెట్ ఫైట్ నడుస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు నేతలు. నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల కోసం ఓవైపు..ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించినా అదే నియోజకవర్గంలో కంటిన్యూ అయ్యేందుకు మరికొందరు ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీగా ఉన్నారు.ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైసీపీలో వర్గ విభేదాలు పీక్‌కు చేరాయి. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు మాజీ ఎంపీ బుట్టా రేణుక మరోవైపు యువ నాయకుడు రాజీవ్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య కోల్డ్ వార్ రచ్చకెక్కుతుంది. ఎవరికి వారు బల ప్రదర్శనలు చేయడం, పార్టీ లైనుకు భిన్నంగా పోటాపోటీగా కార్యక్రమాలు చేయడం చర్చకు దారితీస్తోంది. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఎమ్మిగనూరు వైసీపీలో విభేదాలు హీటెక్కాయి. బుట్టా రేణుక వర్గం ఒక కార్యక్రమం చేపట్టగా, రాజీవ్ రెడ్డి వర్గం మరోలా కోటి సంతకాల సేకరణలో పాల్గొన్నాయి. పార్టీ నేతలంతా కలిసి కోటి సంతకాలు సేకరణ పూర్తి చేయాలని వైసీపీ అధినేత జగన్ భావించారు. అదే విధంగా క్షేత్రస్థాయిలోనూ చెప్పుకొచ్చారు. కానీ ఆ పరిస్థితి కనిపించలేదు. ఇతర చోట్ల పరిస్థితి ఎలా ఉన్నా.. ఎమ్మిగనూరులో మాత్రం బుట్టా రేణుక వర్సెస్ రాజీవ్ రెడ్డి వర్గపోరు మరోసారి హాట్ టాపిక్ అయింది.బలమైన రెడ్డి సామాజిక వర్గం అంతా తనవైపే ఉందని రాజీవ్ రెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేస్తుండగా జగన్ చెప్పిందే తాను చేస్తున్నానని బుట్టా రేణుక వాదిస్తున్నారు. వచ్చే ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉన్నప్పటికీ విభేదాలు పెట్టుకొని పార్టీలో చీలికలు తెస్తున్నారని క్యాడర్ రగిలిపోతోందట. ఎవరి తరఫున మాట్లాడితే ఎవరికీ కోపం వస్తుందో..ఏ నేతకు మద్దతు తెలిపితే ఎవరికి కోసం వస్తుందోనన్న డైలమా కార్యకర్తల్లో నెలకొందట. ఇటు బుట్టా, అటు రాజీవ్‌రెడ్డి వర్గాలు ఆర్థికంగా బలంగా ఉండడం, రెండు వర్గాలకు అంతో ఇంతో ప్రజాబలం ఉండటంతో ఎవరినీ కాదనలేని పరిస్థితిలో పార్టీ అధిష్టానం ఉందట. ఎమ్మిగనూరులో పరిణామాలను పార్టీ అధిష్టానం సీరియస్ తీసుకోకపోవడానికి ఇదే కారణమంటున్నారు. టికెట్ ఫైటే కాదు..ప్రజల్లోకి వెళ్లేప్పుడు కూడా ఎవరికి వారుగా వెళ్లడం ఎవరికి వారుగా కార్యక్రమాలు చేపట్టడం వంటివి క్యాడర్‌లో ఆందోళనకు దారితీస్తున్నాయట.2024 ఎన్నికల్లో ఎమ్మిగనూరు నుంచి బుట్టా రేణుక పోటీ చేశారు. ఆ తర్వాత వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఏడాదిన్నరగా కొనసాగుతూ వచ్చారు. అయితే బుట్టా రేణుక రాజకీయ ఎదుగుదల..మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, ఆయన వర్గీయులకు మింగుడు పడటం లేదట. ఎలాగైనా ఆమెను ఎమ్మిగనూరు నుంచి పంపించాలని పట్టుబట్టి..ఇప్పటికే బుట్టా రేణుకను ఎమ్మిగనూరు వైసీపీ ఇంచార్జ్ పదవి నుంచి తప్పించారు. ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మనుమడు రాజీవ్‌రెడ్డిని వైసీపీ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. అయితే నియోజకవర్గం ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించినా..పార్లమెంటు సమన్వయ కర్తగా బుట్టా రేణుక ఎమ్మిగనూరులో తన వర్గాన్ని కాపాడుకుంటూ వస్తున్నారట. ఇలా రెండు వర్గాలు ఎవరికి వారే బల ప్రదర్శనకు దిగుతుండటంతో క్యాడర్‌లో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయట. వర్గపోరుకు వైసీపీ అధిష్టానం ఎలా చెక్ పెడుతుందో చూడాలి.

## ఆర్గానిక్ ఐస్ క్రీమ్ ను ప్రారంభించిన నటుడు అలి

హైదరాబాద్ చిన్నతనం నుంచి తనకు ఐస్క్రీమ్ అంటే చాలా ఇష్టమని, తనతల్లి సీతాఫల్ ఐస్క్రీమ్ అమితంగా ఇష్టపడుతుందని టాలీవుడ్ సినీనటుడు అలీ తెలిపారు. నగరంలోని చందానగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్గానిక్ స్టోర్ ను అలీ ప్రారంభించారు. ప్రస్తుత తరం ఐస్క్రీమ్స్ విభిన్న రకాలు అందుబాటులోకి వస్తుండటం నచ్చిందని, తనకు ఉలవపాడు మామిడిపండు ఐస్క్రీమ్ రుచి బాగుందని, దేశంలోనే మొట్టమొదటి ఏకైక ఆర్గానిక్ క్రీమరీగా ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు సుహాస్ ను ప్రశంసించారు. కేవలం ఒక్క రూపాయికే ఒక గ్రాము ఐస్క్రీమ్ అందిస్తున్నామని సుహాస్ తెలిపారు.

# కడపలో రెడ్డప్ప గారి రాజకీయానికి చెక్

కడప డిసెంబర్ 23, ఏపీ రాజకీయాల్లో కడప జిల్లాది ప్రత్యేక స్థానం. ఎందుకంటే దశాబ్దాలుగా అక్కడ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ హవా నడిచింది. నందమూరి తారక రామారావు లాంటి నేతలు సైతం కడప విషయంలో అనేక రకాల ఆలోచనలు చేశారు. కానీ అనుకున్న స్థాయిలో సక్సెస్ కాలేకపోయారు. కడపలో ఏకపక్ష విజయం తెలుగుదేశం పార్టీకి ఎప్పటికీ లోటే. రాజశేఖర్ రెడ్డి ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీకి ఆ జిల్లాలో తిరుగులేదు. జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హవా నడిచింది. కానీ గడిచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. పది అసెంబ్లీ సీట్లకు గాను ఏడు చోట్ల టిడిపి కూటమి గెలుపొందింది. నేతలంతా సమన్వయంతో పని చేయడంతో ఇదంతా సాధ్యమైంది. అయితే రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో జరిగిన పరిణామాలకు.. కడపలో రెడ్డప్ప గారి కుటుంబం దూకుడు తోడు కావడంతో టిడిపి కూటమికి ప్లస్ గా మారింది. రెడ్డప్ప గారి మాధవి రెడ్డి కడప ఎమ్మెల్యేగా విజయం సాధించగా.. ఆమె భర్త శ్రీనివాస్ రెడ్డి టిడిపి జిల్లా అధ్యక్షుడిగా చాలా ఏళ్లుగా కొనసాగుతూ వచ్చారు. ఇప్పుడు టిడిపి అధ్యక్ష పదవి నుంచి రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డిని తొలగించారు. ఇది కడప జిల్లాలో పొలిటికల్ హీట్ పెంచింది.తెలుగుదేశం పార్టీ కూటమి కడప జిల్లాలో విజయం సాధించింది. ఫలితాలు వచ్చాక మాత్రం నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డికి పార్టీ హై కమాండ్ ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో ఆయన ఎవరిని లెక్క చేయలేదు. పార్టీ మంచి విజయం సాధించి పట్టు నిలుపుకోవాల్సిన సమయంలో నేతల మధ్య విభేదాలు పెరుగుతుండడం పై హై కమాండ్ ఆందోళన చెందింది. ఇటువంటి తరుణంలో రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డిని టిడిపి అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగించడం నిజంగా సాహసమే. ఎందుకంటే కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ పట్టు సాధించడానికి ఆ కుటుంబమే కారణం. కానీ మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. టిడిపి నేతల ఒత్తిడికి చంద్రబాబు తలొగ్గాల్సి వచ్చింది.రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ టిడిపి పగ్గాలు తీసుకొని చాలా ఏళ్లు అవుతోంది. వాస్తవానికి తెలుగుదేశం పార్టీ అత్యంత క్లిష్ట సమయంలోనే ఆయన అధ్యక్ష పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆయన గత ఐదేళ్లకు పైగా ఆ పదవిలో ఉన్నారు. టిడిపి అధ్యక్ష బాధ్యతలు అంటేనే ఎవరు ముందుకు రాని రోజుల్లో నేనున్నాను అని ముందుకొచ్చి ఆ బాధ్యతలు స్వీకరించారు. అయితే కూటమి గెలిచిన తర్వాత టిడిపి నేతలతో ఆయనకు విభేదాలు ఏర్పడ్డాయి. సహజంగానే చంద్రబాబుపై ఈ విషయంలో ఒత్తిడి పెరిగింది. అందుకే ఆయన స్థానంలో భూపేష్ రెడ్డిని నియమించారు చంద్రబాబు. ఆయన బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి స్వయానా అన్న కొడుకు. 2014లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఆదినారాయణ రెడ్డి టిడిపిలోకి ఫిరాయించారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి టార్గెట్ అవుతానని భావించి బిజెపిలో చేరారు. కానీ ఆయన అన్న కుమారుడు టిడిపిలోని కొనసాగుతూ వచ్చారు. 2024 ఎన్నికల్లో జమ్మలమడుగు టిడిపి అభ్యర్థిగా భూపేష్ రెడ్డి అంత సిద్ధం చేసుకున్నారు. కానీ చివరి నిమిషంలో బిజెపితో పొత్తు కుదరడంతో ఆ సీటు ఆ పార్టీకి వెళ్ళింది. బాబాయ్ కోసం ఆ సీటు వదులుకున్నారు భూపేష్ రెడ్డి. కడప పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. దీంతో ఆయనకు టిడిపి జిల్లా అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టారు చంద్రబాబు. అయితే అదే అధ్యక్ష పదవి కోసం రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి వ్యతిరేకులు ప్రయత్నించారు. చివరకు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయాన్ని తీసుకుని భూపేష్ రెడ్డిని నియమించినట్లు తెలుస్తోంది.

# ఆర్మీ అమ్ముల పొదిలోకి ఆత్మాహుతి డ్రోన్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23, పహల్గాం ఉగ్రదాడి.. 26 మంది యాత్రీకుల కాల్చివేత.. తర్వాత భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో మన సైనిక శక్తి పాకిస్తాన్‌తోపాటు ప్రపంచ దేశాలకు తెలిసిపోయింది.

భారత సైన్యం జరిపిన మెరుపు దాడి.. పాకిస్తాన్ డ్రోన్ దాడులను సమర్థవంతంగా ఎదుర్కొనడం చూపిన ప్రపంచ దేశాలు షాక్ అయ్యాయి. ఇదే సమయలో మనకు మిత్రులు ఎవరు.. శత్రువులు ఎవరు అన్నది నిర్ధారణ అయింది. దీంతో మనం మరింత సమర్థవంతంగా, శక్తివంతంగా కావాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ క్రమంలో కేంద్రం ఇప్పటికే ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా సరికొత్త ఆయుధాలు రూపొందిస్తోంది. విదేశాల నుంచి కూడా సరికొత్త టెక్నాలజీ ఆయుధాలు కొనుగోలు చేస్తోంది. తాజాగా 850 ఆత్మాహుతి డ్రోన్ల కొనుగోలు తుది దశకు చేరింది. డిసెంబర్ చివర్లో రక్షణ మంత్రిత్వ శాఖ సమావేశంలో ఆమోదం లభించనుంది. పహల్గాం దాడి తర్వాత అప్రమత్తత పెరిగిన సందర్భంలో, ఈ డ్రోన్లు ప్రాణనష్టం లేకుండా శత్రు లక్ష్యాలను నిర్మూలిస్తాయి.

భవిష్యత్తులో 30 వేల డ్రోన్ల సమకూర్జన ప్రణాళికలో ఇది మొదటి దశ.నేషనల్ ఏరోస్పేస్ లేబొరేటరీస్ అభివృద్ధి చేసిన ఈ డ్రోన్లు 1,000 కి.మీ. దూరం ఎగురుతాయి. రాడార్‌లకు తప్పిపోయి లక్ష్యాలను ధ్వంసం చేస్తాయి. రష్యా?ఉక్రెయిన్ యుద్ధంలో ఇలాంటి ఆయుధాలు ప్రధాన పాత్ర పోషించాయి. రెండామూల ప్రపంచ యుద్ధంలో జపాన్ కామికాజే విమానాల్లా ఈ డ్రోన్లు పనిచేస్తాయి.పదాతి దళం ప్రతి ప్లాటూన్‌కు 10 డ్రోన్లతో 'అశనీ' దళాలు ఏర్పాటు చేయనుంది.

గుంపుగా ప్రయోగిస్తూ కొన్ని నిఘా చేస్తూ, మిగతావి దాడి చేస్తాయి. పేలుడు పదార్థాలు మోసుకెళ్లి రాడార్‌లకు తప్పుకుని దాడి చేస్తాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమెంగ్ రంగంలో సైన్యం ప్రయోగాత్మక పరీక్షలు పూర్తి చేసింది. క్రమంగా వాయుసేన, నౌకాదళాల్లోకి తీసుకువస్తారు.ఏప్రిల్ 22 పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్ డ్రోన్లు ప్రయోగించింది.

భారత్ వాటిని అడ్డుకున్నప్పటికీ, భవిష్యత్ ముప్పులను ఎదుర్కొనేందుకు డ్రోన్ శక్తి పెంచుకుంటోంది.

# వైకుంఠ ఏకాదశికి పకడ్బందీ ఏర్పాట్లు



తిరుమల శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఆగమోక్తంగా నిర్వహించాం . వైకుంఠ ఏకాదశి రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ ఏర్పాట్లు
చేస్తున్నామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘల్ అన్నారు. ఆన్లైన్ లక్కీ డిప్ ద్వారా టికెట్లు పొందిన 1.89 లక్షల మందికి మాత్రమే వైకుంఠ ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి రోజుల్లో దర్శనం వుంటుంది. టికెట్లు ఉన్న భక్తులు వారికి కేటాయించిన సమయానికే రావాలి. క్యూలైన్లలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా 2 గంటల్లోనే దర్శనం పూర్తయ్యేలా ప్రణాళిక. జనవరి 2 నుంచి 8 వరకు (మిగిలిన 7 రోజులు) సామాన్య భక్తులకు సర్వదర్శన అనుమతి వుంటుందని అన్నారు. 4వ రోజు నుంచి 10వ రోజు వరకు రోజుకు 15 వేల ఎస్ఎస్డి (సాతా) టోకెన్లు, 1,500 శ్రీవాణి టోకెన్లు ఆన్లైన్లో విడుదల చేస్తాం. చివరి 3 రోజులు తిరుపతి స్థానికుల కోసం రోజుకు 5,000 చొప్పున ప్రత్యేక టోకెన్ల కేటాయింపు జరుగుతుంది. వైకుంఠ ద్వారా దర్శనం కోసం అధిక రద్దీ ఉంటుంది. చంటిపిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు తిరుమల యాత్ర వాయిదా వేసుకోవాలి. జనవరి 8 తర్వాతే రావాలని టీటీడీ సూచన. భక్తుల భద్రత కోసం 3,500 మంది పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది మరియు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ వుంటుంది. క్యూలైన్లలోని భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేసామని అన్నారు. .

# డీ లిమిటేషన్ కు లైన్ క్లియర్

హైదరాబాద్, డిసెంబర్ 23, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను 300 డివిజన్లను పెంచడంపై దాఖలైన 80 పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని తెలిపింది. అభ్యంతరాలు తెలిపేందుకు ఇచ్చిన గడువు ముగిసిందని హైకోర్టు గుర్తు చేసింది. దీంతో ప్రభుత్వం గ్రేటర్ ను 300 వార్డులుగా విభజించడానికి అడ్డంకులు తొలగిపోయినట్లయింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరిస్తూ, వార్డుల సంఖ్యను 150 నుండి 300కు పెంచుతూ ప్రభుత్వం డీలిమిటేషన్ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన అశాస్త్రీయంగా ఉందంటూ పలువురు కోర్టును ఆశ్రయించారు. పిటిషన్లపై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి, తొలుత 300 వార్డుల జనాభా వివరాలు, మ్యాప్‌లను 24 గంటల్లో పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని ఆదేశించారు. అయితే, దీనిపై ప్రభుత్వం అప్పీలుకు వెళ్లడంతో డివిజన్ బెంచ్ ఈ ఉత్తర్వులను పాక్షికంగా సవరించింది. కేవలం పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేసిన వార్డులు ముఖ్యంగా వార్డు నెం. 104 - షా అలీ బండా, 134 - లంగర్ హౌజ్ వివరాలు మాత్రమే బహిర్గతం చేయాలని స్పష్టం చేసింది. వార్డుల విభజనపై ప్రజలు తమ అభ్యంతరాలను సమర్పించడానికి హైకోర్టు అదనపు సమయం కేటాయించింది. తొలుత డిసెంబర్ 17తో ముగియాల్సిన గడువును కోర్టు డిసెంబర్ 19 వరకు పొడిగించింది. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ డీలిమిటేషన్ అనేది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, ఇందులో కోర్టుల జోక్యం పరిమితంగా ఉండాలని వాదించారు. కేంద్ర సెన్సస్ కమిషనర్ ఆదేశాల ప్రకారం డిసెంబర్ 31, 2025 నాటికి ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉందని, అందుకే వేగంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ చేశామని, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.డీలిమిటేషన్ పై ప్రభుత్వానికి చాలా అభ్యంతరాలు వచ్చాయి. ఒకే వార్డు రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోకి వస్తోందని కొందరు ఫిర్యాదు చేశారు. కొన్ని వార్డుల్లో 18 వేల జనాభా ఉంటే, మరికొన్నింటిలో 70 వేల వరకు ఉండటంపై కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. హయత్ నగర్ వంటి ప్రాంతాల్లో చారిత్రక కట్టడాలు ఒక వార్డులో, ఆ ప్రాంత పేరుతో ఉన్న మరో వార్డు వేరే చోట ఉండటంపై స్థానికులు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ అధికారులు అభ్యంతరాలను స్వీకరిస్తూనే, మరోవైపు కోర్టు కోరిన వార్డుల మ్యాప్‌లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. డిసెంబర్ 31లోగా తుది నివేదిక సిద్ధం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. దానికి సంబంధించి కోర్టు వద్ద అడ్డంకులు అన్నీ తొలగిపోయినట్లయింది.

# మెస్సీ టూర్ లో 100 కోట్లు... రంగంలోకి ఈడీ



న్యూఢిల్లీ, డిసెంబర్ 23, అర్జెంటీనా ఫుట్బాల్ ఆటగాడు మెస్సి ఇటీవల తన గోట్ టూర్ భాగంగా ఇండియాకు వచ్చాడు. ఈ క్రమంలో కోల్ కతా లో ముందుగా పర్యటించాడు. అక్కడి సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల 22 నిమిషాల్లోనే మైదానం నుంచి వెళ్లిపోయాడు.. హైదరాబాదులో అతని టూర్ సజావుగానే సాగింది. ముఖ్యమంత్రి స్వయంగా ఫుట్బాల్ ఆడాడు. దీంతో సందడి వాతావరణం ఏర్పడింది. ముంబైలో కూడా నిర్వహించిన గోట్ టూర్లో సచిన్ నుంచి మొదలుపెడితే మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వరకు అందరూ హాజరయ్యారు.కోల్ కతా టూర్ లో నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల పెను దుమారం ఏర్పడింది. దీంతో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ క్షమాపణ చెప్పాల్సి వచ్చింది. ఆ రాష్ట్రానికి చెందిన క్రీడా శాఖ మంత్రి రాజీనామా కూడా చేయాల్సి వచ్చింది. అంతేకాదు శతద్రు అనే వ్యక్తిని కూడా పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక్కడితోనే ఈ వివాదం ఆగిపోవడం లేదు. ఈ వ్యవహారాన్ని లోతుగా దర్యాప్తు చేస్తే(గ్భ్రాంతికరమైన వాస్తవాలు తెలుస్తున్నాయని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన దర్యాప్తు సంస్థ చెబుతోంది. దీనికి సంబంధించి జాతీయ మీడియాలో వార్తలు కూడా వస్తున్నాయిమెస్సీ టూర్ లో భారీ కుంభకోణం చోటుచేసుకుందని తెలుస్తోంది. జాతీయ మీడియాలో వస్తున్న వార్తలు, సిట్ దర్యాప్తు జరుపుతున్న తీరు ప్రకారం దాదాపు 100 కోట్ల కుంభకోణం జరిగి ఉంటుందని సమాచారం. మెస్సీ తో ఫోటోలు దిగడం, టికెట్ల విక్రయాలలో అవకతవకలు చోటు చేసుకన్నాయని తెలుస్తోంది. ఇప్పటికే ఈవెంట్ నిర్వాహకుడు శతద్రు ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి ఇంట్లో సోదాలు కూడా జరిపారు. అతని ఖాతాలో ఉన్న 22 కోట్లను సీజ్ చేశారు. ప్రత్యేక దర్యాప్తు సంస్థ దీనిని లోతుగా విచారిస్తోంది. కోల్ కతా లోని శతద్రు ఇంటికి వెళ్లి చూసిన ప్రత్యేక దర్యాప్తు బృందం ఒక్కసారిగా ఆశ్చర్యపోయింది. అతడి సామ్రాజ్యాన్ని చూసి నోరు వెళ్ళబెట్టింది.దాదాపు మూడు అంతస్తులలో అతడు భవనాన్ని నిర్మించుకున్నాడు.. తన ఇంటిపై ఏకంగా అతడు ఫుట్ బాల్ మైదానాన్ని నిర్మించుకున్నాడు. అతి పెద్ద ఈతకొలను.. అన్ని రకాల సౌకర్యాలు ఉన్న కార్యాలయం.. అతడు నివసిస్తున్న ఇంట్లో ఉన్నాయని ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు గుర్తించారు..మెస్సి టూర్ ద్వారా శతద్రు బృందం భారీగా సంపాదించిందని.. 100 కోట్ల వరకు వెనకేసుకుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెస్సి తో ఫోటో దిగడానికి పది నుంచి 30 లక్షల వరకు నిర్వాహకులు వసూలు చేశారు. మీ చెల్లింపులకు సంబంధించి అధికారికంగా ఎటువంటి లెక్కలు చూపించలేదు. టికెట్ల విక్రయాలలోను భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలోనే శతద్రు ఖాతాలో ఉన్న 22 కోట్లను పోలీసులు సీజ్ చేశారు. ఇంకా లోతుగా దర్యాప్తు జరిపితే మరిన్ని విషయాలు వెలుగు చూస్తాయని తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో కూడా మెస్సి పర్యటించిన నేపథ్యంలో.. ఇక్కడ కూడా అక్రమాలు జరిగి ఉంటాయని ప్రతిపక్ష గులాబీ పార్టీ ఆరోపిస్తోంది. అయితే దీనిపై కాంగ్రెస్ పార్టీ కూడా అదే స్థాయిలో విమర్శలు చేస్తోంది. అడ్డగోలుగా మాట్లాడటం గులాబీ పార్టీకి అలవాటైపోయిందని మండిపడుతోంది.

# కలకలం రేపుతున్న ఎఫ్ స్టీన్ ఫైల్స్

న్యూఢిల్లీ, డిసెంబర్ 23, (న్యూస్ పల్స్) ప్రపంచవ్యాప్తంగా ఎఫ్ స్టీన్ ఫైల్స్ ఎంతటి సంచలనం సృష్టిస్తున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ వ్యవహారంలో వేలాది ఫోటోలు ఉన్నాయని.. ప్రపంచప్తంగా పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న వ్యక్తులంతా ఇందులో ఉన్నారని అమెరికా మీడియాలో ప్రధానంగా వార్తలు వస్తున్నాయి. దీనికి తోడు మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ నుంచి మొదలు పెడితే.. ట్రంప్ వరకు అందరూ ఉండడంతో ఒక్కసారిగా కలకలం నెలకొంది.ఇటీవల అమెరికా మీడియాలో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ ఫోటోలు దర్శనమిచ్చాయి. అతడితో పాటు కొంతమంది అమ్మాయిలు కూడా ఉన్నారు. కొన్ని ఫోటోలు అత్యంత దారుణంగా ఉన్నాయని.. అవి బయట పెడితే ఆ ప్రముఖుల అసలు గుట్టు బయటపడుతుందని చాలామంది అనుకున్నారు. అయితే ఇందులో కొంతమేర మతలబు చోటుచేసుకుంది. అంతేకాదు ట్రంప్ ఫోటోలు కూడా మాయమయ్యాయి. దీంతో తెరవెనక ఏదో జరిగి ఉంటుందని అందరు అనుకున్నారు. అయితే ఊహించని విధంగా సోమవారం తెల్లవారుజామున కొన్ని ఫోటోలు బయటకు రావడంతో మరోసారి కలకలం ఏర్పడింది.ఎప్ స్టీన్ వ్యవహారానికి సంబంధించిన దాదాపు 16 ఫైల్స్ మాయమైనట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు కొద్దిరోజులుగా వ్యాఖ్యానిస్తున్నాయి. అయితే వీటిలో న్యాయశాఖ సంబంధించిన వెబ్ పేజీ నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోటో మళ్లీ ప్రత్యక్షమైంది. కొద్ది రోజులు ఈ ఫోటో మిస్ అయినట్టు అమెరికా మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ ఫోటోకు సంబంధించి తాత్కాలికంగా రివ్యూ కోసమే తొలగించామని అమెరికా న్యాయశాఖ అధికారులు చెప్పడం గమనార్హం. అయితే ఆ ఫోటోలో ట్రంప్ తన భార్య మెల్లనియ, ఎప్ స్టీన్, అతడి స్నేహితురాలు గిస్లైన్ మాక్స్ వెల్ కనిపించారు.ట్రంప్ ఫోటో మాయం వెనక అమెరికాను ఆశాక అధికారులు స్పందించారు. ఈ వ్యవహారంలో ఉన్న యువతులకు సంబంధించిన గుర్తింపులు, ఇతర వ్యవహారాలు బయటికి రాకుండా ఉండడానికి చర్యలు తీసుకున్నామని.. దాని సమీక్ష కోసం ట్రంప్ ఫోటో బయటికి రాకుండా తొలగించామని అమెరికా న్యాయశాఖ అధికారులు పేర్కొన్నారు. అయితే ఇదంతా తాత్కాలికంగానే చేశామని.. ఈ కేసులో ఎవరైతే బాధితులుగా ఉన్నారో.. వారిని మాత్రమే తాము రక్షించడానికి దస్త్రాలలో సవరణలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఎవరి వైపు తాము పక్షపాతం ప్రదర్శించడం లేదని.. సమరూపకంతోనే వ్యవహరిస్తున్నామని వెల్లడించారు.

# జపాన్ సునామీ వాల్

టోక్యో, డిసెంబర్ 23, (న్యూస్ పల్స్) జపాన్ పేరు చెప్పగానే మనసులో మెరిసే అత్యాధునిక సాంకేతికతలతోపాటు, విపత్తుల ముందు చూపే అసాధారణ ధైర్యం కూడా గుర్తొస్తుంది. ఈ దేశం గతంలో భూకంపాలు, సునీమాలు, అగ్నిపర్వతాల బ్లాస్టింగ్ కారణంగా అపార నష్టం చవిచూసింది. అందుకే, భవిష్యత్ ముప్పులను అడ్డుకోవడానికి అసాధారణ ప్రణాళికను అమలు చేసింది. సముద్రతీరాల్లో 395 కిలోమీటర్ల పొడవునా భారీ గోడ నిర్మించి, తమ ప్రాంతాలను మహా తరంగాల నుంచి కాపాడుకుంది.రక్షణ వ్యవస్థ కేవలం ఇంజనీరింగ్ అద్భుతం మాత్రమే కాదు, ప్రకృతి సహాయంతో ముడిపడిన సమగ్ర పరిష్కారం. గోడకు సమీపంలో 9 మిలియన్ల చెట్లను నాటి, దట్ట అడవిని సృష్టించారు. సముద్ర అలల ఉద్ధృతిని మొదట కాంక్రీట్ అడ్డుకుంటుంది, ఆ తర్వాత చెట్లు అదనపు స్థిరత్వం అందిస్తాయి. ఈ డ్యూయల్ సిస్టమ్ పర్యావరణాన్ని కాపాడుతూ, విపత్తు ప్రభావాన్ని తగ్గిస్తుంది.ఈ మోడల్ మానవులు, ప్రకృతి సమన్వయంతో విపత్తులను ఎదుర్కోవచ్చని నిరూపిస్తోంది. జపాన్ పట్టుదల, ముందుచూపు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇలాంటి సజనాత్మక విధానాలు భవిష్యత్ రక్షణలో కీలకం. విపత్తులను ఎదుర్కోవడంలో జపాన్ వారి ప్రణాళిక మరియు పట్టుదల ప్రపంచానికే ఆదర్శం.

# గ్రేటర్ హైదరాబాద్ వాసులకు గుడ్‌న్యూస్

హైదరాబాద్, డిసెంబర్ 23, హైదరాబాద్ నగర ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించే దశగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిల్ కార్పొరేషన్ ఒక సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను బకాయిల పరిష్కారం కోసం జీహెచ్ఎంసీ బంపర ఆఫర్ ప్రకటించింది. నగరంలోని ప్రైవేటు, ప్రభుత్వం ఆస్తులకు సంబంధించి పేరుకుపోయిన పన్ను బకాయిలపై భారీ మినహాయింపులను కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 90 శాతం వడ్డీ మినహాయింపు: ఒకేసారి చెల్లింపుతో విముక్తి ఈ పథకం ప్రకారం ఆస్తి పన్ను బకాయి ఉన్న వినియోగదారులు తమ పెండింగ్ బకాయిలపై ఉన్న వడ్డీలో ఏకంగా 90 శాతం మినహాయింపును పొందవచ్చు. అంటే వినియోగదారులు తాము చెల్లించాల్సిన అసలు పన్నుతోపాటు కేవలం పది శాతం వడ్డీని మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. ఈ వన్‌టైమ్ సెటిల్‌మెంట్ విధానం ద్వారా వేల సంఖ్యలో ఉన్న పన్ను చెల్లింపుదారులకు గొప్ప ఉపశమనం లభించనుంది. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని రాల ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు ఈ రాయితీ వర్తిస్తుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. విస్తరించిన నగరానికి వర్తింపు: ఇటీవల గ్రేట్ హైదరాబాద్ పరిధిని ప్రభుత్వం భారీగా విస్తరించిన సంగతి తెలిసిందే. ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకొని ఉన్న 20 పురపాలక సంఘాలు, ఏడు నగరపాలక సంస్థలన జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ విలీన ప్రక్రియతో బృహత్ నగరంగా అవతరించిన హైదరాబాద్‌లో కొత్త ప్రాంతాలను కూడా ఈ ప్రాపర్టీ ట్యాక్స్ ఆఫర్ వర్తించనుంది. దీని వల్ల అటు ప్రజలకు వడ్డీ భారం తగ్గడమే కాకుండా ఇటు జీహెచ్ఎంసీకి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా నగర వాసులు తమ ఆస్తి పన్ను రికార్డులను క్లియర్ చేసుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు. అప్పుల భారం లేకుండా నవ నగర నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి

పెనుమంట్ర పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం పొలమూరు గ్రామంలో నిన్న అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారు. గోడను బైక్ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతులు ముగ్గురూ ఒకే గ్రామానికి చెందినవారు కావడంతో పొలమూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతులను సత్యనారాయణ (28), అంజిబాబు (25), రాజు (19)గా గుర్తించారు. అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఇంటికి తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు పేర్కొంటున్నారు.

సమాచారం అందుకున్న పెనుమంట్ర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పంచనామా నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెనుగొండ సిఐ రాయుడు విజయ కుమార్ తెలిపారు.

# కేసీఆర్ ను నమ్మేదెలా



హైదరాబాద్, డిసెంబర్ 23, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ మళ్లీ యాక్టివ్ కానున్నారన్నది ఆ పార్టీ నేతలకే నమ్మకం కలగడం లేదు. ఎందుకంటే పార్టీ ఆవిర్భావ సభలో వరంగల్ లో ఇక జనంలోనే ఉంటానని చెప్పిన కేసీఆర్ నిన్నటి వరకూ బయటకు రాలేదు. ఇప్పుడు మరోసారి వచ్చి ఇదిగో వస్తున్నానంటే నమ్మడానికి పార్టీ నేతలు కానీ, కార్యకర్తలు కాని మానసికంగా సిద్ధంగా లేరు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో వరంగల్ లో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో కూడా ఇలాగే ప్రకటన చేశారు. కానీ ఆవిర్భావ దినోత్సవాలు జరిగి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఫామ్ హౌస్ గడప దాటలేదు. వరంగల్ సభలో కూడా ఆవేశంగా ప్రకటించిన కేసీఆర్ తర్వాత అయితా పయితా లేరు. అదే విషయాన్ని ఇప్పుడు కార్యకర్తలు గుర్తుకు తెస్తున్నారు.దాదాపు చాలా రోజుల తర్వాత తెలంగాణ భవన్ కు వచ్చిన కేసీఆర్ పార్టీ నేతల సమావేశంలో ఆవేశంగా మాట్లాడారు. నల్లగొండ, మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని ఆదేశించారు. అయితే ఈ మూడు సభలకు కేసీఆర్ హాజరవుతారా? లేదా? అన్నది ఇప్పటికీ అందరికీ అనుమానమే. కానీ తాను వస్తానని చెప్పి అన్ని ఏర్పాట్లు చేయమంటారు. కానీ వచ్చేంత వరకూ నమ్మకం లేదన్నది బీఆర్ఎస్ నేతల నుంచి వినిపిస్తున్న మాట. అయితే ఇక కేసీఆర్ బయటకు రాకపోతే అసలుకే ఎసరు తప్పదన్న భయం నేతల్లో ఇప్పటికే నెలకొని ఉంది. ఇప్పటికే అన్ని ఎన్నికల్లో ఓటమి పాలయిన బీఆర్ఎస్ ఇక కేసీఆర్ బయటకు రాకపోతే మరింత క్యాడర్ నీరుగారిపోతుందని తెలుసు.బీఆర్ఎస్ వర స ఓటములతో పాటు కుమార్తె కల్వకుంట్ల కవిత ఇప్పటికే యాత్ర పేరిట జనంలోకి వెళుతున్నారు. సామాజికయాత్ర పేరుతో తెలంగాణలో పర్యటిస్తూ పార్టీ నేతలపైనే విమర్శలు చేయడాన్ని కనీసం కేసీఆర్ ఖండించకపోవడం కూడా విమర్శలకు దారి తీస్తుంది. శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలయి రెండేళ్లు దాటుతున్నప్పటికీ పార్టీ అధినేత కేసీఆర్ కార్యకర్తలను కలిసేందుకు ఇష్టపడకపోవడం కూడా పార్టీపై ఎఫెక్ట్ పడనుందని చెబుతున్నారు. కేసీఆర్ ఫాం హౌస్ వదిలి జనంలోకి రావాలని క్యాడర్ కోరుకుంటున్నారు. కానీ కేసీఆర్ ను చూస్తుంటే ఇప్పట్లో కదిలేలా కనిపించడం లేదు. మరి కేసీఆర్ మీడియా సమావేశంలో చెప్పినట్లు బయటకు వస్తారా? రారా? అన్న చర్చ పార్టీలో జరుగుతుంది.

## పొన్నం కౌంటర్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ మీడియా సమావేశంలో కూర్చుని తోలు తీస్తామంటే ఊరుకోబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలోనే డీపీఆర్ వెనక్కు వచ్చిందని అన్నారు. నిజంగా నీటి పారుదల శాఖపై చర్చించాలంటే అసెంబ్లీ సమావేశాలకు రావాలని కోరారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై చర్చించడానికి తాము కూడా సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు.ప్రజలు మీ తోలు తీసినా మీలో మార్పు రాలేదన్నారు. కేసీఆర్ పాతపురాణాన్ని వల్లె వేశారన్నారు. దద్దమ్మ పాలన చేసింది తాము కాదని,మీరేనని పొన్నం ప్రభాకర్ అన్నారు. మీ హయాంలో డీపీఆర్ వెనక్కు వచ్చినప్పుడు నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. జగన్, మోదీతో అంటకాగినప్పుడు ఏమయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ఇప్పటికే మీ బిడ్డ కవిత నీ తోలు తీస్తుందని మండి పడ్డారు.

# కేసీఆర్ గేర్ మార్చారా...

# పాలమూరు జిల్లా టార్గెట్..

హైదరాబాద్, డిసెంబర్ 23, రేవంత్ పేరును ప్రస్తావించకుండానే..గట్టిగానే అటాక్ చేశారు కేసీఆర్. రేవంత్ సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్‌కు చెందిన కృష్ణా జలాల వాటా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను సెంట్రిక్‌గా కేసీఆర్ ఇండైరెక్ట్‌గా రేవంత్ రెడ్డిపై సీరియస్ కామెంట్స్ చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల డీపీఆర్‌ను కేంద్రం వెనక్కి పంపితే నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారంటూ ఫైరయ్యారు. డీపీఆర్ను వెనక్కి పంపితే భూమి, ఆకాశాన్ని ఏకం చేసి లొల్లి చేయాల్సింది పోయి ప్రభుత్వం సైలెంట్‌గా ఉందని పరోక్షంగా రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు కేసీఆర్.పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన సభలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగట్టి తీరుతామ్. పెద్ద ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామ్. బహిరంగ సభలకు తాను స్వయంగా హాజరవుతానంటూ..ఇక పూర్తిస్థాయిలో రంగంలోకి దిగుతానని చెప్పకనే చెప్పారు గులాబీ బాస్. ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందాలే తప్ప.. వేరే ధ్యాసే లేదని రేవంత్ రెడ్డి సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎక్కడికక్కడ నిలదీస్తామని..అన్యాయాలపై ప్రశ్నిస్తామని హెచ్చరించారు.అయితే ఎక్కడా కేసీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును పలకలేదు. రేవంత్ పేరును ప్రస్తావించకుండానే ఓ రేంజ్‌లో విమర్శలు, ఆరోపణలు చేయడం మరోసారి సమ్‌థింగ్ స్పెషల్‌గా మారింది. ఆఖరికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేరును పలికిన కేసీఆర్, రేవంత్ రెడ్డి పేరును మాత్రం పలకకపోవడం ఆసక్తికరంగా మారింది.

రేవంత్ పేరును తీయకుండానే ఆయనపై కేసీఆర్ యుద్ధం ప్రకటించారన్న చర్చ సాగుతోంది.ఇక సీఎం రేవంత్ రెడ్డి యాజ్ టీజ్‌గా మాజీ సీఎం కేసీఆర్‌ను నేరుగా టార్గెట్ చేశారు. పదేళ్ల పాలనలో తెలంగాణను 8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన కేసీఆర్ ఒక ఆర్థిక ఉగ్రవాది అంటూ మండిపడ్డారు. కలుగులో దాక్కున్న ఎలుకలా ఇన్నాళ్లు మౌనంగా ఉండి.. ఇప్పుడు బయటకు వచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దమ్ముంటే జనవరి 2న జరిగే అసెంబ్లీ సమావేశాలకు రావాలని..తెలంగాణకు ఎవరు మేలు చేశారో అక్కడే తేల్చుకుందామంటూ సవాల్ చేశారు రేవంత్.పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా కేసీఆర్ తీరు మారలేదని..కమిషన్ల కోసమే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారంటూ దుమ్మెత్తిపోశారు. అయితే రేవంత్ రెడ్డి పేరు తీయకుండా కేసీఆర్ సీఎం సొంత జిల్లాలోని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణాజలాల అంశాలను బేస్ చేసుకుని టార్గెట్ చేస్తే, సీఎం రేవంత్ రెడ్డి మాత్రం యథావిధిగా కేసీఆర్‌ను టార్గెట్ చేయడం చర్చకు దారితీస్తోంది. ఇక ఇప్పుడు కేసీఆర్ యాక్టీవ్ కాబోతుండటంతో తెలంగాణలో ఇకపై రాజకీయం రంజుగా ఉంటుందన్న టాక్ వినిపిస్తోంది.

టార్గెట్ సాగునీటి ప్రాజెక్టులు

గులాబీ అధినేత కేసిఆర్ మొత్తానికి ఫామ్హౌస్ నుంచి బయటికి వచ్చారు. శనివారం రాత్రి హైదరాబాదులోని నంది నగర్ లో తన నివాసానికి వచ్చారు. చాలా రోజుల తర్వాత కెసిఆర్ బయటికి రావడంతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో సంచలనం నెలకొంది. కెసిఆర్ ఇప్పటికిప్పుడు బయటకు రావడం వెనుక బలమైన కారణం ఉంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కేసీఆర్ బయటకు కనిపించడం అత్యంత అరుదుగా మారింది. పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారం తర్వాత ఆయన వ్యవసాయ క్షేత్రానికి పరిమితమైపోయారు. గులాబీ పార్టీ పాతిక సంవత్సరాల పండుగకు ఆయన వరంగల్ నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. ఆ తర్వాత ఓ టీవీ ఛానల్ నిర్వహించిన ఇంటర్వ్యూకు కూడా హాజరయ్యారు. ఇటీవల తన మేనల్లుడు హరీష్ రావు తండ్రి చనిపోతే కేసీఆర్ బయటికి వచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో స్టార్ క్యాంపైనర్ గా కెసిఆర్ పేరు పేర్కొన్నప్పటికీ.. ఆయన బయటికి రాలేదు.తనను కలిసే నేతలతో మాత్రమే కేసీఆర్ మాట్లాడుతున్నారు. కేటీఆర్, హరీష్ రావు తో అప్పుడప్పుడు సమావేశం అవుతున్నారు.. ఎన్నికల్లో, వివిధ సందర్భాలలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాల గురించి మాత్రమే ఆయన మాట్లాడుతున్నారు. అయితే ఇన్ని రోజుల తర్వాత కెసిఆర్ బయటికి వచ్చారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానమైన చర్చ జరుగుతుందని సమాచారం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల పోలవరం నల్లమల సాగర్ నిర్మాణాన్ని ప్రతిపాదించింది. దీనిపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది.

గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపాదించిన పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టుపై కూడా చర్చ జరుగుతుందని తెలుస్తోంది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు 45 టీఎంసీల కృష్ణా నీటితో సర్దుకుపోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన తీరును గులాబీ పార్టీ తప్పుపడుతోంది.

తాము అధికారంలో ఉన్నప్పుడు 90 టీఎంసీల నీటి కోసం పోరాటం చేసామని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 45 టీఎంసీలకు ఇలా ఒప్పుకుంటుందని గులాబీ పార్టీ ప్రశ్నిస్తోంది. ఈ వ్యవహారంపై ఉద్యమ కార్యాచరణ రూపొందించాలని గులాబీ అధినేత భావించినట్టు సమాచారం.

ఉద్యమ కార్యాచరణకు సంబంధించి తేదీలను మాత్రం ప్రకటించకపోవచ్చని.. ఎందుకంటే త్వరలో స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికలు జరగబోతున్నాయని.. అందువల్లే పార్టీ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.. చాలాకాలం తర్వాత కెసిఆర్ బయటికి వచ్చిన నేపథ్యంలో రేవంత్ రెడ్డికి సవాళ్లు విసిరే అవకాశం లేకపోలేదని? మరి దీనిని ముఖ్యమంత్రి ఎలా స్వీకరిస్తారో చూడాల్సి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# డుమ్మా టీచర్లకు రేవంత్ షాక్

# 50 మంది తొలగింపు

హైదరాబాద్, డిసెంబర్ 23, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నానాటికీ దిగజారుతుంది. ఇప్పటికే ఒక్క విద్యార్థి కూడా లేని ప్రభుత్వ బడులు తెలంగాణలోనే అధికంగా ఉన్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. మరోవైపు సర్కార్ బడుల్లో విధులు నిర్వహించే కొందరు టీచర్లు వేళాపాళా లేకుండా ఇష్టారీతిన సెలవులు పెట్టడంపై రేవంత్ సర్కార్ కీలక చర్యలకు ఉపక్రమించింది. ఇకపై టీచర్లు చెప్పా పెట్టకుండా విధులకు నెల రోజులపాటు వరుసగా గైర్హాజరైతే వారి ఉద్యోగం శాశ్వతంగా తొలగించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ప్రకటన జారీ చేశారు. సర్కార్ బడుల్లోని ఎఫ్ఆర్ఎస్, మధ్యాహ్న భోజనం అమలు వంటి విషయాలపై డీఈఓలతో తాజాగా ఆన్‌లైన్‌లో సమీక్షించారు.ఎఫ్ఆర్ఎస్ ద్వారా ఏయే స్కూళ్లలో ఉపాధ్యాయుల హాజరు ఎంత శాతం ఉందో తెలుసుకునే వెసులుబాటు ఉంది. ఈ వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నందున వాటిపై డీఈవోలు తరచూ సమీక్షించాలని విద్యాశాఖ ఆదేశించింది. ఉపాధ్యాయులు నెలరోజులపాటు ఎలాంటి అనుమతి లేకుండా విధులకు హాజరు కాకుంటే షోకాజ్ నోటీసు జారీ చేయాలని, విచారణలో రుజువైతే ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు గెజిట్‌లో ప్రచురించాలని డీఈఓలకు సూచించారు. ఒక రోజు అనధికారికంగా స్కూల్‌కి రాకున్నా ఇదే విధంగా చర్యలు తీసుకోవచ్చు. అయితే అకస్మాత్తు అనారోగ్యం, రోడ్డు ప్రమాదం వంటి సాకులతో కోర్టుల్లో కేసులు వేసే అవకాశం ఉన్నందున నెల రోజులు అనధికారిక సెలవు పెడితే షోకాజ్ నోటీసులు ఇవ్వాలని తెలిపారుకాగా గత ఆగస్టు నుంచి ఎఫ్ఆర్ఎస్ అమల్లోకి రావడంతో టీచర్లు వచ్చిన, వెళ్లిన సమయం నమోదవుతోంది. అయితే టీచర్స్ టైమింగ్స్‌పై అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. కేవలం విధులకు హాజరయ్యారా? లేదా? అన్నదే పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఇకపై టీచర్ల ఆలస్యంపై కూడా దృష్టి సారిస్తామని అధికారులు చెబుతున్నారు. మరోవైపు యేటా కొందరు టీచర్లు దీర్ఘకాలిక సెలవులపై వెళ్తుంటారు. 6 నెలలని అనుమతి తీసుకొని రెండేళ్లైనా విధులకు రావడం లేదు. అలాంటి వారిని గత రెండేళ్లలో సుమారు 50 మందిని ఉద్యోగాల నుంచి తొలగించినట్లు విద్యాశాఖ తెలిపింది. కనీసం సెలవులను పొడిగించుకుంటామని కూడా సమాచారం ఇవ్వడం లేదని, ఇలా దీర్ఘకాలికంగా విధులకు హాజరు కానివారిని కూడా తొలగించాలని సూచించారు.

కాగా ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 24 వేల పాఠశాలల్లో సుమారు 1.15 లక్షల మంది టీచర్లు విధులు నిర్వహిస్తున్నారు

# పావు వంతు లెక్చరర్లతో చదువు సాగేదెలా...

హైదరాబాద్, డిసెంబర్ 23, రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల పరిస్థితి దారుణంగా తయారైంది. సరిపడ బోధనా సిబ్బంది లేక సర్కారు కాలేజీల పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. ఉన్నత విద్యను ప్రభుత్వం పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఖాళీ అవుతున్న పోస్టులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు భర్తీ చేయకపోవడంతో డిగ్రీ కాలేజీల్లో బోధించే అధ్యాపకుల సంఖ్య ప్రతి ఏటా తగ్గిపోతోంది.రెగ్యులర్ అధ్యాపకులను నియమించకుండా వారి స్థానంలో గెస్ట్, కాంట్రాక్ట్ అధ్యాపకులను నియమించుకొని నెట్టుకొస్తున్నారు. కాలేజీల్లో సరి పడా సిబ్బంది లేకపోవడంతో తమ పిల్లలను ఆ కాలేజీల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు పెద్దగా సుముఖత చూపించడంలేదు.

డిగ్రీ కాలేజీల్లోని కీలక పోస్టులైన ప్రిన్సిపాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో 149 డిగ్రీ కాలేజీలుంటే, వీటిలో 4,520 పోస్టులకు పనిచేస్తున్నది మాత్రం కేవలం 1,695 మందే. 2,825 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. ఇందులోనూ 2,570 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉండడం గమనార్హం. ఈ 2,570 పోస్టుల్లో 50 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా, మరో 50 శాతం జూనియర్ లెక్చరర్లను ప్రమోషన్ల ద్వారా భర్తీచేస్తారు. అంతేకాకుండా 145 ప్రిన్సిపాల్ పోస్టులకు గానూ ప్రస్తుతం పని చేస్తున్నది కేవలం 84 మందే.మిగతా పోస్టులు ఖాళీనే. ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు 133 ఉంటే కేవలం 23 మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఇంకా 110 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విద్యార్థులను ఆటలు ఆడించే పరిస్థితే లేదు. లైబ్రేరియన్ పోస్టులు 133 ఉంటే, ఏకంగా 90 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. పనిచేస్తున్నది 43 మంది మాత్రమే. ఇలా ప్రధాన పోస్టుల్లో సిబ్బంది లేక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు కునారిల్లుతున్నాయి. ఉన్నవారినే ఇన్‌చార్జిలుగా పెట్టి కళాశాలలను నెట్టుకొస్తున్న పరిస్థితి ఉంది. సరిపడ అధ్యాపకులు కాలేజీల్లో లేకపోవడంతో అడ్మిషన్లు తీసుకునేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఇష్టపడంలేదు. పేరున్న మంచి కాలేజీల్లో సీట్లు నిండితున్నా మిగతా కాలేజీల్లో అయితే నిండడం కష్టంగానే మారింది. ఈ ఏడాది కాలేజీల్లో సీట్లు అంతంత మాత్రంగానే నిండాయి. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో దాదాపు 90 వేల సీట్లుంటే 51 వేల అడ్మిషన్లు మాత్రమే నిండాయి.

సిబ్బంది కొరత, సరైన వసతుల్లేకపోవడంతో ఇంటర్ తర్వాత చాలా మంది విద్యార్థులు ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లోనే చేరుతున్నారు. ప్రైవేట్ కాలేజీల్లో దాదాపు 1.22 లక్షల మంది చదువుతున్నారు. ప్రైవేట్ వైపు విద్యార్థులు మళ్లకుండా ఉండాలంటే ప్రభుత్వం అధ్యాపక పోస్టులను భర్తీ చేయడంతోపాటు కాలేజీల్లో ల్యాబ్‌లు, ఇతర వసతులను కల్పించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# పూర్ణమార్కెట్ లో అగ్నిప్రమాదం

విశాఖపట్నం విశాఖ పూర్ణ మార్కెట్లో సోమవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఆకస్మికంగా చెలరేగిన ఈ మంటలు వలన మార్కెట్ ఉన్న ఆరు పూజ సామాగ్రి షాపులు పూర్తిగా దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు మరియు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలని అదుపు చేశారు. ప్రమాదం అర్ధరాత్రి జరగడంతో ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించారు..

# మూడేళ్ల ముందు నుంచే టికెట్ల లొల్లి


మహబూబ్ నగర్, డిసెంబర్ 23, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్ బీఆర్ఎస్‌లో వర్గ విభేదాలు పీక్ లెవల్‌కు చేరాయి. కారు పార్టీలో రెండు వర్గాల మధ్య ఆధిపత్య పోరుతో క్యాడర్ రెండుగా చీలిపోయిందన్న టాక్ వినిపిస్తోంది. షాద్ నగర్ నియోజకవర్గంలో 2014, 2018లో రెండు సార్లు ఘన విజయం సాధించిన గులాబీ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైంది. గత రెండేళ్లుగా పార్టీ వర్గ విభేదాలతో కొట్టుమిట్టాడుతోంది. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు, మహబూబ్ నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ఏ మాత్రం పొసగడం లేదు. అంజయ్య యాదవ్, నవీన్ రెండు వర్గాలుగా విడిపోవడంతో ద్వితీయస్థాయి నేతలతో పాటు కార్యకర్తలు అయోమయంలో పడ్డారట. అధికార పార్టీ మీద పోరాడాల్సింది పోయి..సొంత పార్టీలో ఈ కుంపటి ఏంటంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట గులాబీ పార్టీ కార్యకర్తలుమాజీ ఎమ్మెల్యే అంజయ యాదవ్ ఈ సారి తన కుమారుడికి టికెట్ ఇప్పించుకునే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కూడా వచ్చే ఎన్నికల్లో షాద్‌నగర్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ట్రై చేస్తున్నారట. నవీన్ రెడ్డి ఎమ్మెల్యే సీటుపై కన్నేయడంతో తమ సీటుకు ఎసరు వస్తుందన్న ఆందోళనలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వర్గం అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారట. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నవీన్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ తరఫున స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా గెలవడంతో ఆయనపై బీఆర్ఎస్ అధిష్టానానికి మంచి అభిప్రాయం ఉండటంతో పాటు ఆర్థికంగా రాజకీయంగా అన్ని విధాల నవీన్ కుమార్ బలంగా ఉండటంతో స్పీడు పెంచారు. ఇదే ఇప్పుడు అంజయ్య యాదవ్ వర్గంలో ఆందోళనకు కారణమవుతోందని తెలుస్తోంది.ఎమ్మెల్సీ హోదాలో ఉన్న నవీన్ రెడ్డి..హైదరాబాద్‌లోని పార్టీ ఆఫీస్ మొదలుకొని షాద్‌నగర్ వరకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ ప్రజల దృష్టిలో, అధిష్టానం దృష్టిలో పడే ప్రయత్నం చేస్తున్నారట. అంతేకాదు బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలకు షాద్‌నగర్ నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలను తరలించడంతో..కేటీఆర్ కూడా నవీన్ రెడ్డిని అభినందించారట. ఇది మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వర్గానికి ఏ మాత్రం రుచించడం లేదంటున్నారు. అప్పటి నుంచి ఇరు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోదన్న టాక్ వినిపిస్తోంది.లేటెస్ట్‌గా జరిగిన పంచాయతీ ఎన్నికల్లోనూ ఓ వైపు అంజయ్య యాదవ్, మరోవైపు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఎవరికి వారు సెపరేట్‌గా.. తమ వర్గానికి చెందిన అభ్యర్థులను బరిలోకి దింపి చాలా వరకు గెలిపించుకున్నారు. అయితే అంజయ్య యాదవ్, నవీన్ రెడ్డి వర్గ పోరు పార్టీకి డ్యామేజ్ చేస్తుందన్న ఆందోళన క్యాడర్ కనిపిస్తోందట. ఇంకా కొన్ని పంచాయితీల్లో గెలవాల్సి ఉన్నా అంజయ్య యాదవ్, నవీన్ రెడ్డి విభేదాలతో అధికార కాంగ్రెస్‌కు మేలు జరిగిందని అంటున్నారు. ఇక షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ మద్దతుదారులుగా బరిలో నిలిచి గెలిచిన సర్పంచ్‌లను తెలంగాణ భవన్‌లో సన్మానించారు కేటీఆర్.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరు కాలేదు. అంతే కాకుండా ఈ సమావేశంలో అంజయ్య యాదవ్ మళ్లీ భారీ మెజార్టీతో గెలుస్తారని కేటీఆర్ చెప్పడంతో మళ్లీ ఆయనకే టికెట్ అని చెప్పకనే చెప్పారన్న చర్చ మొదలైంది. ఇంకా ఎన్నికలకు మూడేళ్ల సమయం ఉండగానే..మాజీ ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీ టికెట్ ఫైట్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. అప్పటి వరకు పరిస్థితుల్లో మార్పు వచ్చి తనకే టికెట్ వస్తుందన్న ధీమాతో నవీన్ రెడ్డి ఉంటే..అధిష్టానం ఆశీస్సులు తనకే ఉన్నాయని అంజయ్య యాదవ్ చెప్పుకుంటున్నారట. మొత్తానికి షాద్‌నగర్ నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వర్గాల మధ్య కార్యకర్తలు నలిగిపోవాల్సి వస్తుందట. మాజీ ఎమ్మెల్యే వెంట నడవాలో..ఎమ్మెల్సీ చేపట్టిన కార్యక్రమాల్లో పాల్గొనాలో తెలియక గులాబీ పార్టీ కార్యకర్తలు సతమతం అవుతున్నారని అంటున్నారు.

## 29 నుంచి అసెంబ్లీ

హైదరాబాద్, డిసెంబర్ 23, అసెంబ్లీ సమావేశాలు ఈనెల 29 నుంచి మొదలు కానున్నాయి. సమావేశాల్లో కృష్ణా, గోదావరి జలాల అంశమే ప్రధాన అజెండా కావాలి. అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ హయాంలో జరిగిన అన్యాయాన్ని ఎండగడదాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయాల కారణంగా సాగు జలాల విషయంలో తెలంగాణ కోల్పోయిన హక్కులను ప్రజలకు తెలియజేద్దాం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అవసరమైతే సభలోనే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని అభిప్రాయపడ్డారు.పాలమూరు – రంగారెడ్డి ఎత్తుపోతల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సోమవారం ఆయన మంత్రులతో సమావేశమయ్యారు. ఇటీవలి సర్పం చ్ ఎన్నికలు, వచ్చే ప్రాదేశిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, పీఏసీఎస్ ఎన్నికలు, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల షెడ్యూల్‌తోపాటు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.దాదాపు మూడున్నర గంటల పాటు అనేక అంశాలపై చర్చ సాగింది. తెలంగాణ అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్కడ నిర్మిస్తున్న ప్రాజెక్టులను అడ్డుకునే కార్యాచరణపై సీఎం చర్చించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం వల్లే కృష్ణా నీటి వాటాలో అన్యాయం జరిగిందని, ఇదే విషయాన్ని సభ వేదికగా ప్రజలకు పూర్తిగా వివరించాలనే నిర్ణయం తీసుకున్నారు. పంచాయతీ ఎన్నికలు మంచి ఫలితాలనే ఇచ్చాయని, కొన్ని పొరపాట్లు వల్ల స్థానాలు తగ్గాయని సీఎం అభిప్రాయపడినట్లు తెలిసింది.వచ్చే ప్రాదేశిక ఎన్నికల్లో ఆ పొరపాట్లకు తావు లేకుండా చూసేందుకు ఎత్తుగడలు రూపొందించేందుకు సిద్ధమయ్యారని సమాచారం. పంచాయతీ ఫలితాలపై మంత్రులకు ర్యాంకులు ఇచ్చినట్లుగా తెలిసింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులదే బాధ్యత తీసుకోవాలని సీఎం సూచించినట్లుగా తెలిసింది. మండల పరిషత్‌లతో పాట్లు జడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సీఎం పిలుపునిచ్చినట్లు సమాచారం.జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల విలీనం.. డివిజన్ల ఏర్పాటుపై తీసుకున్న నిర్ణయాలు, నిబంధనలు మంత్రులకు సీఎం వివరించారు. కేంద్రం వద్ద పెండింగ్ నిధుల అంశంపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రానికి రావాల్సిన వాటిపై శాఖల వారిగా ఆయా మంత్రులు ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం సూచించారు.

# సామాజిక వివక్షతను, బ్రాహ్మణుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా తన జీవితకాలం మొత్తం పోరాటం చేసిన మహనీయుడు పెరియార్ రామస్వామి

## -నేడు ఆయన వర్ధంతి



భారతీయ సమాజంలో కుల వ్యవస్థ నరనరాల్లో జీర్ణించుకొని అన్ని రంగాల్లో అసమానతలు పెరగడానికి కారణమైంది. ఈ అసమానతలను రూపుమాపడానికి సాహు మహరాజ్, నారాయణ గురు, రామస్వామి పెరియార్ వంటి సామాజిక విప్లవవీరులు చేసిన త్యాగఫలితంగా భారతదేశం స్వేచ్ఛా, సమానత్వం, సామాజిక, ఆర్థిక, రాజకీయాలు పునాదులుగా ఏర్పడిన భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూనే సమసమాజ నిర్మాణానికి దోహదం చేశారు. దక్షిణ భారతదేశ ప్రజలచే ముఖ్యంగా తమిళనాడు ప్రజలచే పెరియర్‌గా తాన్ తై పెరియర్‌గా ఆత్మీయంగా పిలవబడే ఈరోడ్ వెంకట రామస్వామి 1879 సెప్టెంబరు 17న ఈరోడ్‌లో జన్మించారు. సంఘ సంస్కర్తగా, హేతువాదిగా, ఆత్మగౌరవ ఉద్యమ నిర్మాతగా ద్రావిడ ఉద్యమ సారథిగా ఆయన చేసిన సేవలకు గుర్తుగా ప్రజలు ఆయనను పెరియర్‌గా పిలుచుకునేవారు. 'పెరియర్' అంటే 'పెద్ద మనిషి' అని అర్థం.సమాజంలో ఆయన కుల, మత, వర్గ ఆధిపత్యాలపై తిరుగుబాటు చేశాడు. కుల, మత రహిత సమసమాజం కావాలని ఆయన ఆకాంక్ష. కానీ నిన్నగాక మొన్న పరువు హత్యలు ఈ దేశంలో జరిగిన తరుణంలో పెరియర్ జయంతి, వర్ధంతి లు నిర్వహించుకుంటున్నామంటే ఆయన ఆకాంక్ష ఇంకా అలాగే ఉంది. మహిళలకు సమాన హక్కులు కావాలని ఆయన కాంక్షించారు. పెరియర్ ముఖ్యంగా సమాజంలో ప్రధానంగా నెలకొని ఉన్న బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ప్రశ్నించారు. దక్షిణ భారతానికి చెందిన ద్రావిడులపై ఉత్తరానికి చెందిన బ్రాహ్మణ ఆధిపత్యాన్ని సహించేది లేదని స్వీయభావన ఉద్యమాన్ని నిర్మించారు. అగ్రవర్ణాలు తమ ఆధిప త్యాన్ని కొనసాగిం చడం కోసమే ఈ దేవుండ్లు, గుడులు, గోపురాలను నిర్మి స్తూ పనికిమాలిన పురాణా లను సృష్టించారని ప్రచారో ధ్యమాన్ని సాగించడం ద్వారా ఆయన ప్రముఖ హేతువాదిగా పేరు పొందారు. హేతువాదం, ఆత్మగౌరవం, స్త్రీ హక్కులు, కుల నిర్మూలన కోసం పెరియర్ చేసిన పోరాటం అప్పటికీ, ఇప్పటికీ ఒక చరిత్రగా మిగిలిపోతుంది. మూల-ద్రావిడ వాసులైన బ్రాహ్మణేతరులను, భార తదేశానికి చెందిన బ్రాహ్మ ణులు దోపిడీ చేయడాన్ని అణివేయడాన్ని వ్యతిరేకించారు. తమిళ సమాజాన్ని విప్లవ మార్గంలో నడిపి కుల వివక్షతను తొలగిం చడానికి తీవ్రంగా కృషి చేసిన వ్యక్తిగా తమిళ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి పెరియర్ రామస్వామి. అందుకే ఆయ నను ఆధునిక కాల ప్రవ క్తగా, ఆగేయ ఆసియా సోక్రటిస్‌గా, సామాజిక విప్లవ పితామహుడిగా, అజ్ఞానం, అంధ విశ్వాసాలు, అసంబద్ధమైన అచిర వ్యవహారాల ను వ్యతిరేకించే వారిగా యునెస్కో అభివర్ణించింది. "దేవుడు లేడు, దేవుడు లేడూ, అసలు దేవుడే లేడు" అనే నినాదంతో పెరియర్ సాగించిన ఉద్యమం ప్రధానమైనది, కుల, మత వ్యత్యాసాలు కలిగిన భారతదేశం తనకు వద్దని, కుల, మత రహితమైన భారతమే తనకు కావాలని పోరాటం చేశాడు. కుల, మతాలను రాజ్యాంగం నిషేధించినప్పుడే కుల, మత రహిత సమాజం ఏర్పడుతుందని ఆయన వాధించాడు. హిందుత్వ వాదాన్ని గట్టిగా వ్యతిరేకించారు. కాబట్టే వారికి పెరియర్ అంటే గిట్టడం లేదు. పెరియర్ తన ఆశయాల సాధన కోసం 1939లో జస్టిస్ పార్టీ పెట్టారు. 1944లో జస్టిస్ పార్టీని 'ద్రావిడ్ దార్ కళనంగా' మార్చారు. ఈ పార్టీ సామాజికోద్యమానికే ప్రాధాన్యతని చ్చి ఎన్నికలకు దూరంగా ఉండి మరీ పోరాటం చేసింది. అంట రానితనం, కులం, వర్ణ వివక్షత తీవ్రంగా ఉన్న దేశంలో ప్రజల తో ఆత్మగౌరవాన్ని పెంపొందించడం, వారి మధ్య ఉన్న సా మాజి క ఆర్థిక సమానత్వాన్ని సాధించడం కుల వ్యవస్థను దోపిడీ మ యమైన సాంప్రదాయాలను నిర్మూలించడమే పెరియర్ ధ్యేయం. హిందూ మతం ఆపాదించిన తరతరాల బానిసత్వాన్ని వదిలించుకునేందుకు దేవుడు ఒక్కడే, మనుషులంతా ఒక్కటే అని చాటడం మంచిదని ప్రభోధించాడు. ఎప్పుడు ఆయన భావాలు, ఆలోచనలు విప్లవాత్మకమైనవిగానే ఉండేవి. దేశం కుల, మత కంపులో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో మత దురహంకారాన్ని వ్యతిరేకిస్తూ శాస్త్రీయ, హేతుబద్ధమైన జీవన విధానాన్ని అవలంభించారు.రామస్వామి పెరియార్ 1973 డిసెంబరు 24న తన 94వ ఏట మరణించారు.ఆత్మగౌరవ పోరాటాలు చేసిన దళితులు, స్త్రీలు, బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని ధారపోసి, తన చివరి శ్వాస వరకు సమసమాజం కోసం పోరాటం చేసిన సామాజిక విప్లవకారుడు పెరియర్ రామస్వామి

# నేడు జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం

భారతదేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 24వ తేదీని జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా జరుపుకుంటారు, దీనిని జాతీయ వినియోగదారుల దినోత్సవం అని కూడా పిలుస్తారు, డిసెంబర్ 24, 1986న వినియోగదారుల రక్షణ చట్టం భారత రాష్ట్రపతి ఆమోదం పొందిన రోజును గుర్తుచేసుకునేందుకు దీనిని నిర్వహిస్తారు. వినియోగదారులకు వారి హక్కులు మరియు బాధ్యతల గురించి అవగాహన కల్పించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.వినియోగదారులకు వారి హక్కుల గురించి మరింత అవగాహన కల్పించడానికి ఈ చట్టం అమలు చేయబడింది. వినియోగదారుల హక్కులను కాపాడటం మరియు వినియోగదారులు మార్కెట్ దుర్వినియోగానికి గురికాకుండా చూసుకోవడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం.వినియోగదారుల రక్షణ చట్టం అన్యాయమైన వాణిజ్య పద్ధతులను నియంత్రిస్తుంది.ఈ పద్ధతుల నుండి వినియోగదారులకు రక్షణను కూడా అందిస్తుంది. ఈ చట్టం వినియోగదారులకు పరిష్కార వేదికల ప్రభావవంతమైన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ద్వారా వారి వివాదాలను త్వరగా పరిష్కరించడంలో సహాయపడుతుంది. అప్పీలేట్ కోర్టులు వినియోగదారులకు వారి వ్యత్యాసాలకు చవకైన పరిష్కారం లభించేలా చూస్తాయి.ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని మార్చి 15న జరుపుకుంటారు.

## పేకాట క్లబ్ పై దాడి

## 32 లక్షల స్వాధీనం

ఏలూరు నూజివీడు నియోజకవర్గంలోని పోతవరప్పాడు లోని మ్యాంగో రిక్రియేషన్ క్లబ్ లో ఆదివారం రాత్రి పోలీసులు రైడ్ చేశారు ఆ సమయంలో పేకాటాడుతున్న వారిని అదుపులోకి తీసుకుని 135 కార్లను సీజ్ చేసి రవాణా శాఖ అధికారులతో చెక్ రిపోర్ట్ రాయించి, సుమారు 32 లక్షల రూపాయలు నగదు కూడా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.అందులో భాగంగా గత రాత్రి మ్యాంగో మాంగో బే రిక్రియేషన్ క్లబ్లో పోలీసులు జరిపిన దాడిలో పట్టుబడ్డ 281 మంది పేకాట రాయుళ్లను నూజివీడు కోర్టులో సోమవారం అర్ధరాత్రి 12 గంటల 30 నిమిషాలకు పోలీసులు హాజరు పరిచారు.మొత్తం 7 బస్సులలో పేకాట రాయుళ్లను నూజివీడు కోర్టుకు తరలించగా నూజివీడు కోర్టు వద్ద హై టెన్షన్ వాతావరణం చోటుచేసుకుంది తమ బంధువులను,నాయకులను విడిపించడానికి భారీగా చేరుకున్న సదరు పేకాట రాయుళ్లకు సంబంధించిన వ్యక్తులు పోలీసులతో వాగ్వివాదానికి దిగి ఉగ్రవాదులను తీసుకు వెళ్తున్నట్లు తీసుకువెళ్తున్నారని ధ్వజమెత్తారు.నూజివీడు పట్టణ సీఐ సత్య శ్రీనివాస్, రూరల్ ఎస్సై జ్యోతి బస్సు వాగ్వివాదానికి దిగుతున్న బంధువులను అక్కడ నుండి పంపించి ఎటువంటి గొడవ జరగకుండా ప్రశాంత వాతావరణం తీసుకువచ్చారు.కోర్టులో రెండు గంటల పాటు వాగ్వివాదాలు నిన్న అనంతరం న్యాయమూర్తి అర్ధరాత్రి రెండు గంటలకు వారికి బెయిల్ మంజూరు చేశారు.

# హిందూవులందరూ బీజేపీ కి ఓటెయ్యాలి

హైదరాబాద్ రాబోవు జిహెచ్ఎంసి ఎన్నికల్లో ప్రతి హిందువు బిజెపికి ఓటు వేసి భారతీయ జనతా పార్టీ మేయర్ పదవి కైసం చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి సీనియర్ నేత చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి అన్నారు. సాయి రామ్ నగర్ కాలనీ కాలనీ వాసులతో కలిసి పలు అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు.. అభివృద్ధి పనులలో భాగంగా పలు కాలనీలో కాలనీ వాసులతో కలిసి పర్యటించారు . బిఆర్ఎస్ మరియు అధికార కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎం తో కుమ్మక్కయ్యా అన్నారు. కాంగ్రెస్కు ఓటు వేసిన బిఆర్ఎస్ కు ఓటు వేసిన ఎంఐఎంకు వేసినట్లే అని మధుసూదన్ రెడ్డి తెలిపారు చంపాపేట్ డివిజన్లో అత్యధికంగా అభివృద్ధి పనులు చేపట్టింది తానే అని రాబోవు ఎన్నికల్లో కూడా బిజెపికే పట్టం కట్టాలని వంగా మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకున్న కవిత



యాదాద్రి జాగృతి జనంబాట కార్యక్రమం లో పాల్గొనేందుకు కవిత వెళ్తుండగా ఆమెకు అభివాదం చేసేందుకు ప్రయత్నించి తండ్రీకుమార్తె బైక్ పై నుంచి కింద పడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో భాగంగా బీబీ నగర్ ఎయిమ్స్ కు వెళ్తుండగా నారపల్లి వద్ద బైక్ అదుపుతప్పి తండ్రీకుమార్తె కింద పడిపోయారు,. వారిని గమనించి కవిత వెంటనే తన వాహనం ఆపేసి కింద పడిన తండ్రీకుమార్తె వద్దకు వెళ్లి తన కాన్వాయ్ లోని వాహనం లో స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. తండ్రీకుమార్తెలకు ప్రథమ చికిత్స చేయించారు. ఇద్దరికి ప్రమాదం లేదని డాక్టర్లు తెలిపారు.

# అర్ధరాత్రి అంతాయిపల్లిలో గుండాల హల్చల్

మేడ్చల్?మల్కాజిగిరి జిల్లా శామీర్ పేట మండలం అంతయిపల్లి బిట్స్ కాలనీ సర్వేనెంబర్ 108 వద్ద ఉద్రిక్తత....సోమవారం రాత్రి పెద్ద ఎత్తున కిరాయి గుండాలు, రౌడీ మూకలు పట్టాదారుల భూమిలో హద్దులు మార్చి ఆక్రమణలకు యత్నం. నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన కిరాయి గుండాలతో గత కొన్ని రోజులుగా పహారా కాస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. మాగం దేవేందర్ రెడ్డి మరియు మాగం నర్సింహారెడ్డి లకు చెందిన పట్టా భూమిలో సీసీ కెమెరాలను ధ్వనీసం చేసి, కంచెలను తొలగించారు. స్థానిక ప్రజలు నిత్యం ప్రయాణించే రోడ్డు ను సైతం కబ్జా చేసి అడ్డంగా కంటైనర్ను ఏర్పాటు చేసారు. స్థల టు యజమాని ఉదయం తమ స్థలంలోకి వెళ్లి చూడగా వారు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలు సూచిక బోర్డులు మరియు హద్దు రాళ్ల ముక్కలు ముక్కలుగా పడి ఉండడంతో వెంటనే పోలీసులను ఆశ్రయించారు. సంఘటన స్థలానికి చేరుకున్న శామీర్ పేట సిఐ శ్రీనాథ్ తన బృందంతో కబ్జాకి గురైన స్థలాన్ని పరిశీలించి ఆ స్థలంలో తిష్ట వేసిన 15 మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు,.

# రోడ్డు ప్రమాదంలో పెద్ద పులి మృతి



మాచర్ల పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో విషాద ఘటన చోటు చేసుకుంది. వెల్దుర్తి మండలం సిరిగిరిపాడు గ్రామ శివారులోని జాతీయ రహదారి 5 పై తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఒక పెద్దపులి మృతి చెందింది. సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా విజయపురి సౌత్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుజాత మాట్లాడుతూ విజయపురి సౌత్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో మొత్తం నాలుగు పెద్దపులులు ఉన్నాయని, అందులో ఒక పులి తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృత్యువాత పడిందని తెలిపారు. పులి మృతితో అటవీశాఖలో కలకలం రేగింది. ఘటనపై కేసు నమోదు చేసి, పులిని ఢీకొన్న వాహనాన్ని గుర్తించే పనిలో అటవీశాఖ, పోలీస్ అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు.అటవీ జంతువుల సంరక్షణ కోసం జాతీయ రహదారులపై వేగ నియంత్రణ, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# పూర్ణామార్కెట్లో పూజా సామాగ్రి దగ్ధంపై పరామర్శ

**బూడిదైనా రూ. 50 లక్షల సామాగ్రి**

**నష్టపోయిన వ్యాపారులను ఆదుకోవాలి**

**దక్షిణ వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి**

విశాఖపట్నం విశాఖ దక్షిణం పూర్ణా మార్కెట్లో అగ్నిప్రమాదంలో నష్టపోయిన వ్యాపారులను ప్రభుత్వ ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం అర్ధరాత్రి జరిగిన సంఘటనా స్థలాన్ని దక్షిణ వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి వాసుపల్లి సందర్శించారు. వ్యాపారులను పరామర్శించి అగ్ని ప్రమాదం గల కారణాలు నష్టపోయిన సామాగ్రి విలువ అంచనా వివరాలను సేకరించారు. ఆకస్మికంగా చెలరేగిన ఈ మంటల వల్ల 16 పూజ సామాగ్రి షాపులు పూర్తిగా దగ్ధమయ్యాయన్నారు. సుమారు 50 లక్షల సరుకు బూడిదవ్వడం దురదృష్టకరమన్నారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటల్ని అదుపు చేశారనీ ప్రమాదం అర్ధరాత్రి జరగడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. కానీ షాపులో ఉన్న సామాగ్రి పూర్తిగా అగ్నికి బూడిద అయిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో 35 వార్డ్ ప్రెసిడెంట్ కనక రెడ్డి, జిల్లా సెక్రటరీ అభిరెడ్డి అది విష్ణు, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్, సౌత్ పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్ సుధా, గంగాధర్, నగేష్, బతుల రాము, ఈశ్వరరావు,ఇషు,బేవార మహేష్, తాడి రవితేజ, 36 వార్డ్ ప్రెసిడెంట్ మహమ్మద్ షకీల్,దక్షిణ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ ఘటనలను ఖండిస్తూ హిందూ సంఘాల ఆందోళన

హైదరాబాద్:- బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న మారణహోమాన్ని ఖండిస్తూ కొత్తపేట చౌరస్తాలో బంగ్లాదేశ్ జిహాదీల దిష్టిబొమ్మ దహనం జరిగింది. హిందూ మైనారిటీలపై జరుగుతున్న మారణహోమాన్ని తీవ్రంగా ఖండిస్తూ, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, హిందూ వాహిని, స్థానిక బీజేపీ కార్పొరేటర్స్ లతో కలిపి కొత్తపేట చౌరస్తాలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్లో హింసకు పాల్పడుతున్న జిహాదీ శక్తులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారి దిష్టిబొమ్మను దహనం చేశారు. హైదరాబాద్ లో ఉన్న కేంద్ర రక్షణ రంగ సంస్థల చుట్టూ రోహింగ్యాలు అక్రమంగా వచ్చి నివాసం ఉంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వలెనే పెద్ద సంఖ్యలో అక్రమంగా వలస వచ్చి ఇక్కడ శాశ్వతంగా నివాసాలు ఏర్పరుచుకుని ఉండడం ఆందోళనకర విషయమని, కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత వలనే నిఘా లేకపోవడం వలెనే అక్రమంగా వలసలు వస్తున్నారని, వారిని గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ వలస దారులకు అడ్డుకట్ట వేయాలని ఎఊఖ నాయకులు డిమాండ్ చేశారు. బాధిత హిందువులకు న్యాయం చేయాలని, అంతర్జాతీయ సమాజం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు.

## కలెక్టరేట్ లో నారి న్యాయ్ కార్యక్రమం

## పాల్గోన్న మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ శారద


హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంలో మహిళా కమిషన్ ఆధ్వర్యంలో "నారి న్యాయ్" కార్యక్రమం నిర్వహించారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద ఆధ్వర్యంలో నారి న్యాయ్" కార్యక్రమం ఏర్పాటు చేశారు. వివిధ రకాల కేసులకు పరిష్కరించడానికి ఈ కార్యక్రమంలో సంబంధించిన అధికారులు అందరూ పాల్గొన్నారు. ఇంతకుముందు నమోదైన కేసులతోపాటు, వాకింగ్ కేసులకు సంబంధించిన వారు కూడా హాజరయ్యారు. మహిళల యొక్క ఆవేదన వారికి కావలసిన న్యాయం జరగాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ప్రతి జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి వారి యొక్క సమస్యలను పరిష్కరించే దిశలో వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ శారద.మహిళల సమస్యలు, పెండింగ్ లో ఉన్న ఫిర్యాదుల గురించి నేరుగా పిటిషనర్ల నుండి అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదులను వివిధ పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా వెరిఫై చేసి రిపోర్టు రేపు మహిళా కమిషన్ కు తెలియజేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎక్కువ శాతం విడాకుల కేసులు ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,మహిళా కమిషన్ కార్యదర్శి, హైదరాబాద్ జిల్లా డి.డబ్ల్యూ.ఓ, సిడిపిఓలు, ఎస్.హెచ్.ఓ లు...
వివిధ డిపార్ట్ మెంట్ ల అధికారులు పాల్గొన్నారు...

# మధురానగర్ నూతన సర్పంచ్ కు ఆర్యవైశ్య నాయకుల సత్కారం



**చొప్పదండి ని.వ. (గంగాధర మండలం) డిసెంబర్ 23,** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఘణవిజయం సాధించి నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన వేముల భాస్కర్ కు మధురానగర్ ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో మంగళవారం శాలువాతో సత్కారం చేసారు. ఈ సత్కార కార్యక్రమంలో మధురానగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పడకండి సంతోష్, ప్రధాన కార్యదర్శి నాళ్ళ రామ్, ఉపాధ్యక్షులు రేగురి అభిలాష్, బొడ్ల లక్ష్మికాంతం,ముఖ్య సలహాదారుడు నలుమాచు హరికిషన్(రిపోర్టర్), బిక్కుమల్ల నాగరాజు, కోశాధికారి బొడ్ల శ్రీనివాస్, సభ్యులు గుండ సందీప్(మహేశ్వర మెడికల్ షాప్ మధురానగర్ చౌరస్తా), మధురానగర్ ఆర్యవైశ్య సబ్యులు పాల్గొన్నారు.

# విద్యార్దులతో విద్యార్ధిని కొట్టించిన టీచర్లు



కుత్బుల్లాపూర్ ఏడో తరగతి విద్యార్థిపై అదే స్కూల్లో చదువుతున్న విద్యార్థులతో దాడి చేయించిన సంఘటన పేట్బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కొంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో శివరామకృష్ణ కుమారుడు సూర్య 7వ తరగతి చదువుతు న్నాడు. అతన్ని విద్యాంర్థులు పార్కు చేసిన సైకిళ్ల వద్దకు వెళ్లి చూసి రమ్మని ఉపాధ్యాయుడు మధు చెప్పడంతో చూసొచ్చాడు. అయితే సూర్య సైకిళ్ల వద్దకు వెళ్లి వస్తున్నాడని మరో ఉపాధ్యాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, దుండిగల్ మండల ఎంఈవో కృష్ణ వద్దకు తీసుకెళ్లాడు. ఆయన ఆగ్రహించి 10వ తరగతి విద్యా ర్థులను పిలిచి బాలుడి వీపుపై కొట్టాలని ఆదేశించారు. దీంతో వారు రెచ్చిపోయి కర్రతో విపరీతంగా దాడి చేశారు. ఈ విషయం బయట చెబితే పాఠశాల నుంచి టీసీ ఇచ్చి పంపిస్తానని హెచ్ఎం బెదిరించాడు. దెబ్బలు తట్టుకోలేక సూర్య రాత్రి నీరసంగా ఉండటంతో తల్లిదం డ్రులు గుర్తించి ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. ఈ విషయమై పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కృష్ణను సంప్రదించగా తానే విద్యార్థులను పిలిపించి కొట్టుమని చెప్పా నని, కానీ అంత పెద్దగా కొడతారని అనుకోలేదని ప్రిన్సిపాల్ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చాడు.

# యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పది

## -క్రీస్తు బోధనలు మానవాళి శాంతికి మూలకారకాలు
## -అన్ని మతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
## -క్రైస్తవ క్యాలెండర్ ఆవిష్కరణలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మంథని యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పవని ఆయన బోధనలు అందరూ అనుసరించదగినవని, క్రీస్తు బోధనలు మానవాళి శాంతికి మూలకారకాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మంథని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు బాబు మాట్లాడుతూ అన్ని మతాల వారి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పరమత సహనం పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలను మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. శాంతి, జాలి, కరుణ, దయ, ప్రేమ త్యాగం వంటి పదాలకు నిదర్శనం క్రీస్తు అని ఆయన తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు పండుగ జరుపుకోవాలని ఆయన సూచించారు. యేసు క్రీస్తు జన్మ పవిత్రమైనదని, క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్ధన మందిరం పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, అజ్మీరా దయారాజు, కలువల శామ్యూల్, సంఘ పెద్దలు ఎంకే జోసఫ్, రామగిరి కుమార్, అందే రమేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మల్లేష్ కు కుల్చిన చోటే బెషరుతుగా షాపు నిర్మాణం చేసి ఇవ్వాలి.

**చిరు వ్యాపారులకు నష్టపరిహారం చెల్లించి దుకాణాలు ఉచితంగా ఇవ్వాలి.**

**న్యాయం జరుగాకపోతే మున్సిపల్ ముట్టడి**

**రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్.**

గోదావరిఖని :సుందరీకరణ అభివృద్ధి పేరిట దుకణాలు కులగొడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విధ్వంసం సృష్టిస్తున్నారు కాంగ్రెస్ పాలకులు... గతంలో ఓనర్లు ఉన్నవారిని కిరాయిదారులు మార్చుతున్నారు... అభివృద్ధి సాకుతో ఓ పెద కుటుంబాన్ని రోడ్డుమీద పడేసారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తలో అక్రమంగా కుల్చివేసిన ఆకుల మల్లేష్ తిరిగి షాపు నిర్మాణం చేసి ఇవ్వాలని గతంలో కుల్చివేసిన చిరు వ్యాపారులకు నష్టపరిహారం అందించి దుకణాలు నిర్మాణం చేసి ఉచితంగా అందించాలని దినికి పూర్తి భాద్యత స్దానిక ఎమ్మెల్యే తీసుకోవాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ గారు డిమాండ్ చేశారు. మంగళవారం అక్రమ కుల్చివేతలకు నిరసనగా బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్దానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు . కుల్చివేత బాధితులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం అందించారు.రామగుండం లో ప్రజా వ్యతిరేక దుర్మార్గపు పాలన సాగుతుందని కమీషన్ల కోసమే కుల్చడం జరుగుతుందన్నారు. గత రెండు సంవత్సరాల కాలంగా అభివృద్ధి సుందరీకరణ సాకుతో రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని కుల్చివేతలతో నాశనం చేశారన్నారు. ఒక పెద కుటుంబానికి చెందిన ఆకుల మల్లేష్ లలిత దంపతులకు చెందిన షాపును మున్సిపల్ వారు చెప్పినవిధంగా సెట్ బ్యాక్ తీసుకోవాలని చెబుతే అధే విధంగా సెట్ బ్యాక్ తీసుకుని మిగిలిన కట్టాడాన్ని ఉంచింతే కాంగ్రెస్ నాయకులు విజయ్ వచ్చి ఎమ్మెల్యే మాట్లాడుతున్నాడని ఆకుల లలిత తో మాట్లాడమని చెప్పి అదే రోజు అర్ధరాత్రి మల్లేష్ షాపును కుల్చడం దుర్మార్గం అన్నారు. మల్లేష్ షాప్ కు పర్మిషన్ ఉన్నా ఎందుకు కుల్చారని ప్రశ్నించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేసిన చిరు వ్యాపారులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి చేపడుతున్న నిర్మాణాల్లో కుల్చివేతకు గురైనా చిరు వ్యాపారులకు ఉచితంగా అందించాలన్నారు. రెండు రోజుల్లో కుల్చిన స్దలంలో తిరిగి నిర్మాణం చేయాలని లేదంటే బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ముట్టడి చేస్తమని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో నాయకులు మూల విజయ రెడ్డి మాజీ కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణీ కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ జనగామ కవిత సరోజిని బాదె అంజలి నాయకులు నారాయణదాసు మారుతి బోడ్డుపల్లి శ్రీనివాస్ బుర్రి వెంకటేష్ అచ్చే వేణు పిల్లి రమేష్ దొమ్మేటి వాసు మేతుకు దేవరాజ్ నూతి తిరుపతి ఇరుగురాళ్ల శ్రావన్ నీరటి శ్రీనివాస్ జక్కుల తిరుపతి జిట్టవేన ప్రశాంత్ ఈదూనూరి శ్రీకాంత్ వీరాలాల్ అర్శనపల్లి శ్రీనివాస్ కొడి రామకృష్ణ గుంపుల లక్ష్మి నిమ్మరాజుల సాగర్ చింటూ యాసర్ల తిమె?తి కనకరాజు గుర్రం పద్మ సూజాత తదితరులు పాల్గొన్నారు

# రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది

## -రైతు నాయకుడు మూల పురుషోత్తం రెడ్డి ని సన్మానించిన డిగంబర్



మంథని రైతు లేనిదే రాజ్యం లేదని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెజ్జంకి డిగంబర్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మంథని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెజ్జంకి డిగంబర్ ఆధ్వర్యంలో మంథని పట్టణానికి చెందిన రైతు నాయకుడు ,ఉత్తమ రైతు మూల పురుషోత్తం రెడ్డి ని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బెజ్జంకి డిగంబర్ మాట్లాడుతూ రైతులను గౌరవించడం మన అందరి బాధ్యత అని అన్నం పెట్టే అన్నదాతలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.రైతులకు సెలవు అనేది ఉండదని, ఒకవేళ రైతులు సెలవులు తీసుకున్నట్లయితే మనమంతా ఉపవాసం ఉండవలసిందేనన్నారు. అన్నదాతలకు అందరం అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్న ఓదాల సర్పంచ్ నాగుల శారద, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగుల రాజయ్య , చిన్న ఓదాల వార్డ్ సభ్యులు, కార్యకర్తలు ముత్యాల స్వరూప ,రాజేష్, మోత్కు అశోక్, మిట్ట రాజు, ముత్యాల లక్ష్మయ్య, లింగాల మల్లేష్, విజయ్ కుమార్, సిద్ధి శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీయే అధికారి నివాసాలపై ఏసీబీ దాడులు




సికింద్రాబాద్.. మహబూబ్ నగర్ అదనపు రవాణా కమిషనర్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు. అదనపు రవాణా కమిషనర్ కిషన్ నాయక్ ఇంట్లో సోదాలు జరిగాయి. బోయిన్ పల్లి లోని ఆర్ఆర్ నగర్ లో కిషన్ నాయక్ నివాసం వుంటున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల విషయంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. హైదరాబాద్, మహబూబ్ నగర్,రంగారెడ్డి తో పాటు 12 చోట్ల సోదాలు ఏసీబీ అధికారులు నిర్వహించారు. కిషన్ నాయక్ తో పాటు మరో నలుగురు అధికారుల ఇళ్లలో సోదాలు జరిగాయి.

# పీవీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్ భారత రత్నా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 21 వ వర్ధంతి సందర్భంగా పీవీ జ్ఞానభూమి వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్,పీవీ కుటుంబ సభ్యులు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ ,ఇతర ముఖ్య నేతలు నివాళులు అర్పించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు ఆర్థిక సంస్కరణల వేత్త. ఆర్థిక అంశాల్లో భారతదేశం ఈరోజు నిలబడింది అంటే ఆయన చేసిన సంస్కరణలు నిదర్శనం. తెలంగాణ ముద్దు బిడ్డ మా హుస్నాబాద్ నియోజకవర్గ ముద్దు బిడ్డ పీవీ నరసింహారావు కి ఘన నివాళులు అర్పిస్తున్న. అయన చూపిన మార్గంలో వారి సంస్కరణలతో ప్రపంచ మాంద్యం వచ్చిన ,కరోనా లాంటి విపత్తు వచ్చిన దేశం బయటపడి స్వయంగా నిలదొక్కుకుని నిలబడింది అంటే ఆయన సంస్కరణలు స్ఫూర్తి. ఒక గ్రామీణ ప్రాంతంలో జన్మించి ఎలాంటి రాజకీయ నేపధ్యం లేకుండా స్వయం కృషి తో నాయక్వతాన్ని ఒప్పించి మెప్పించి దేశ వ్యాప్తంగా గొప్ప నాయకుడిగా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రధాన మంత్రి వరకు ఎదిగిన వ్యక్తి.. మెజారిటీ ప్రభుత్వం కానప్పటికీ 5 సంవత్సరాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం నడిపిన పీవీ నరసింహారావు గారిని కొనియాడుతున్ననని అన్నారు.

## పట్లూర్ సర్పంచ్ పరశురామును,ఘనంగా సన్మానించిన నాయకులు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 23 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో సర్పంచ్ బానోత్ పరుశురామును ఘనంగా సన్మానించిన వీర శైవ సంగం సభ్యులు చాట్ల రాకేష్ మాజీ ఎంపిటిసి రాజు, నాయకులు పట్లూర్ అన్నలకి అక్కలకి తమ్ముళ్ళకి యువకులకు అందరికీ పేరుపేరునా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని సర్పంచ్ బానోత్ పరశురాం తెలిపారు ఈ గ్రామ అభివృద్ధి గ్రామ సంక్షేమం కోసం



నా వంతు కృషి సహాయ సహకారాలు ఉంటాయని మన ప్రియతమ నాయకులు వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీర్వాదంతో ఈ గ్రామాన్ని మంచి అభివృద్ధి దిశగా నడిపించేందుకు కృషి చేస్తానని మన మర్పల్లిమండల ప్రెసిడెంట్ తుమ్మలసురేష్ కుమార్ యాదవ్ అన్నగారి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగేలా చూస్తానని ముఖ్యంగా విద్య వైద్య ఆరోగ్య పరంగా అభివృద్ధి దిశగా గ్రామాన్ని గ్రామ పెద్దల సమక్షంలో మంచి నిర్ణయాలు తీసుకొని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ బానోత్ పరశురాం తెలిపారు

## నిర్దేశించిన రుణ లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలి డిఆర్ఓ పద్మజారాణి






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి,సంక్షేమ, ప్రయారిటి రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను బ్యాంకులు తప్పనిసరిగా సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి బ్యాంకర్లకు సూచించారు,డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ మరియు డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ అధ్యక్షతన నిర్వహించారు,ఈ సమావేశంలో ఆర్‌బీఐ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం ఎం.వి. కృష్ణ తేజ, డీసీసీబీ బ్యాంక్ సీఈఓ శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నర్సింగ్ రావు, సంక్షేమ శాఖల అధికారులు, డీఆర్‌డీఏ, డీఐసీ, తదితర శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల నియంత్రణాధికారులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఎల్డీఎం నర్సింగ్ రావు సాధించిన రుణ లక్ష్యాన్ని వివరించారు,సెప్టెంబర్ 2025 నాటికి పంట రుణాలు రూ. 1509.73 కోట్లు (86.29 శాతం), మొత్తం వ్యవసాయ రుణాలు రూ. 2681.34 కోట్లు (78.67 శాతం), ప్రయారిటీ రంగ రుణాలు రూ. 4715.43 కోట్లు (89.15శాతం), మొత్తం అడ్వాన్సులు రూ. 10676.28 కోట్లు (91.09శాతం) అందించినట్టు ఎల్ డీ ఎం.వెల్లడించారు,విద్యా రుణాలు, గృహ రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు తదితర అన్ని రంగాల వారీగా లక్ష్యాలు, సాధించిన పురోగతిని బ్యాంకు 8 యనియంత్రణాధికారులతో క్లుప్తంగా చర్చించారు, పద్మజా రాణి,మాట్లాడుతూ,ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు సమన్వయంతో పనిచేస్తేనే జిల్లాలో ఆర్థిక అభివృద్ధి, సంక్షేమ పథకాల లక్ష్యాల సాధన .సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆర్‌బీఐ ఏజీఎం లక్ష్మి శ్రావ్య మాట్లాడుతూ,వ్యవసాయం, ఎంఎస్ఎంఈ (ముద్ర)తో సహా అన్ని ప్రయారిటీ రంగాల్లో రుణాల మంజూరును మరింత పెంచాలని బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకులకు కేటాయించిన గ్రామాలలో జనసురక్ష పథకాలైన పిఎంజెడివై, పిఎంజేజెబివై పిఎంఎస్ బివైఅటల్ పింఛన్ యోజన లలో నమోదు ప్రక్రియను నిరంతరం కొనసాగించి, ఎక్కువ మంది లబ్ధిదారులను చేర్చాలని తెలిపారు.అదేవిధంగా రీ-కెవైసీఆపరేటివ్ ఖాతాలు అంశాలపై కస్టమర్లకు అవగాహన కల్పించాలని, అలాగే కస్టమర్లు, ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ చేయని ఖాతాలను తక్షణమే క్లియర్ చేయాలని అన్ని బ్యాంకులకు సూచించారు,నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ మాట్లాడుతూ, వ్యవసాయ మౌలిక వసతుల రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డు,పశుపోషణ, మత్స్యకార రుణాలు వంటి రంగాల్లో అర్హులైన లబ్ధిదారులకు రుణాల మంజూరును పెంచాలని బ్యాంకర్లకు సూచించారు.






**నాంపల్లి గాంధీభవన్ పజాబలం ప్రతినిధి:** మంగళవారంనాడు గాంధీభవన్ లో మాజీ ప్రధాని పీ.వీ.నరసింహారావు వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించిన ఎఐసీసీ ఓబీసీ కో ఆర్డి నేటర్ నిర్మల్ కూమార్ యాదవ్ గోషామహల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యాంసింగ్ బాబురావ్ ,వినోద్‌కూమార్ భద్రినాద్, లడ్డు . మహవీర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ శాంతి, సేవాగుణాన్ని అలవర్చుకోవాలి క్రిస్మస్ వేడుకల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 23 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా :శాంతి, ప్రేమ, సేవా గుణానికి ఏసుక్రీస్తు ప్రతీక అని ఆరోగ్య శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే దామోదర్ రాజనర్సింహ అన్నారు,అందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలో నిర్వహించిన క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి, క్రైస్తవ సోదరసోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏసు ప్రభువు చూపిన కరుణ, దయ మార్గం మానవాళికి ఆదర్శమన్నారు సమాజంలో శాంతి,సామరస్యాలు, వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు,తమ మతాన్ని ఆరాధిస్తూనే, ఇతర మతాలను గౌరవించాలన్నారు.అన్ని వర్గాల పండుగలను గౌరవించి, ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పలు చర్చిల నుంచి పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# ఘనంగా ‘అటల్ జీ స్మృతి సమ్మేళనం



**ప్రజాబలం ప్రతినిధి:** 'హైదరాబాద్ డిసెంబర్ 23 ;భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా.. హైదరాబాద్‌లోని నారాయణగూడలో ‘అటల్ జీ స్మృతి సమ్మేళనం’ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రధాన అతిథులుగా భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు , మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ , రాజ్యసభ సభ్యులు మరియు బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్ , ఎమ్మెల్సీలు అంజిరెడ్డి , మల్క కొమురయ్య , తదితర నాయకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రధానంగా అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితం, ప్రజాస్వామ్య స్ఫూర్తి, నాయకత్వం, విలువలుపై ప్రసంగాలతో పాటు అర్థవంతమైన చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ సాధారణంగా ప్రజాప్రతినిధులు, నాయకులు శాసనసభలలో వాదనలు, విభేదాలు జరిపే అవకాశం ఉంటుంది. అయినప్పటికీ, సభ వెలుపల వ్యక్తిగత శత్రుత్వాలను పక్కన పెట్టి ముందుకు సాగడం అత్యంత అవసరం. దురదృష్టవశాత్తు, గతంలో ఒక ఎమ్మెల్యే మరో ఎమ్మెల్యేను గేట్ వద్ద కొట్టిన సంఘటనలను మనం చూశాం. అలాంటి ఘటనలు ఎప్పుడూ సమర్థించదగినవి కావు.అలాగే, జయలలిత గారిని అసెంబ్లీ లోపలే దారుణంగా అవమానించిన సంఘటన మనందరికీ గుర్తుంది. ఆ దురదృష్టకరమైన ఘటన ద్రౌపది వస్త్రాపహరణం దృశ్యాన్ని తలపించింది. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్యంలో జరగకూడదు.ప్రజాస్వామ్యాన్ని కాపాడడం, దాన్ని ముందుకు నడిపించిన విషయంలో మనకు ఆదర్శంగా తీసుకోవాల్సిన నాయకుడు భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి అని అన్నారు.నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు కౌన్సిల్‌లో, ముఖ్యమంత్రి గారితో సహా, “ప్రతిదీ ఫ్రీ” అనే విధానం ప్రమాదకరమని స్పష్టం చేశాను. ఈరోజు చాలా ప్రభుత్వాల వద్ద ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి కూడా నిధులు లేవు. రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితులు వస్తున్నాయి. కొందరు పెన్షనర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు, మరికొందరు రోడ్లపైకి వచ్చి భిక్ష అడిగే స్థితి ఏర్పడుతోంది. ఇది చాలా బాధాకరం. అందుకే ప్రభుత్వాలు ఆదాయం – ఖర్చు మధ్య సమతుల్యత పాటించాలి. రెవెన్యూ, ఎక్స్పెండిచర్ మధ్య సమతుల్యత అవసరం. వెల్ఫేర్ ప్రోగ్రామ్స్‌తో పాటు డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ కూడా సమానంగా అమలు చేయాలి. ఈ సమతుల్యతను సాధించిన నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి . అందుకే వాజ్ పేయి గారి జయంతిని ‘గుడ్ గవర్నెన్స్ డే’గా దేశం మొత్తం జరుపుకుంటోంది.ఈరోజు మనం రాజకీయాల్లో భాషా ప్రయోగం ఎంత దూరం వెళ్లిందో గమనించాలి. వ్యక్తిగత విమర్శలను మించి, విధానపరమైన విమర్శలు, సైద్ధాంతిక చర్చలను కొంతమంది మర్చిపోయారు. ఏదైనా వాదనలతో మాట్లాడితే కూడా బూతుల వంటి వ్యాఖ్యలు చేస్తున్న ఘటనలను చూస్తున్నాం.అందుకే ప్రజాస్వామ్య పద్ధతిలో నిజమైన డిబేట్, చర్చలు, ప్రజాస్వామ్య విలువలను గౌరవించడం తప్పనిసరి అని అన్నారు.కొందరు పార్టీ సిద్ధాంతాలను విమర్శించవచ్చు, విధానాలను ప్రశ్నించవచ్చు, కానీ వ్యక్తిగత విమర్శలు చేయకూడదు. అటల్ బిహారీ వాజ్‌పేయి గారి స్ఫూర్తి మనకు ఇదే నేర్పిస్తుంది. ఆయన ఎన్ని విమర్శలు ఎదుర్కొన్నా, వ్యక్తిగత దాడులకు పాల్పడకుండా, విధానాలపై మాత్రమే చర్చించేవారు.తెలంగాణ రాజకీయాల్లో కూడా ఇలాంటి కొత్త పరంపరను కొనసాగించాలి. వ్యక్తిగత దాడుల ద్వారా రాజకీయాలు చేయడం మంచిది కాదు. ప్రభుత్వాలు, ప్రతిపలు రెండూ విధానపరమైన విమర్శలను స్వీకరించి, వ్యక్తిగత దాడులను నివారించాలన్నారు.

## కరీంనగర్ పోలీసులకు సైబర్ నేరాలు, డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ అవగాహన సదస్సు ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ నకిలీ నోట్ల గుర్తింపు, డిజిటల్ అరెస్ట్ వంటి అంశాలపై పోలీసులకు శిక్షణ.రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆర్బీఐ, ఆధ్వర్యంలో మంగళవారంనాడు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర హాలు నందు ఈ-బిఏటి ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్నెస్ మరియు ట్రైనింగ్, కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ చెల్లింపులు, సైబర్ మోసాలు మరియు నకిలీ నోట్ల గుర్తింపుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేరగాళ్లు అవలంబిస్తున్న కొత్త కొత్త పద్ధతుల పట్ల పోలీసు అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే బాధితులకు త్వరితగతిన న్యాయం చేయగలమని సూచించారు.ఈ సదస్సులో క్రింది అంశాలపై కూలంకషంగా వివరించారు.?సైబర్ మోసాలు: ఇటీవల సంచలనం సృష్టిస్తున్న డిజిటల్ అరెస్ట్, లాటరీ స్కామ్‌లు మరియు అనుమానాస్పద లింక్‌ల ద్వారా జరుగుతున్న నేరాలు.సురక్షిత లావాదేవీలు: యూపీఐ, ఎన్ఇఎఫ్ టి,ఆర్ టి జిఎస్ మరియు ఎల్ ఎంపిఎస్ వంటి సేవలను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ముఖ్యంగా యూపీఐ పిన్ భద్రత గురించి వివరించారు.?నకిలీ నోట్ల గుర్తింపు: అసలు నోట్లకు, నకిలీ నోట్లకు ఫేక్ కరెన్సీ, మధ్య ఉండే తేడాలను ఎలా గుర్తించాలి మరియు నోట్ రీఫండ్ నియమాల గురించి అవగాహన కల్పించారు.?ఫిర్యాదుల విధానం: డిజిటల్ లావాదేవీల్లో పొరపాట్లు జరిగినప్పుడు లేదా మోసపోయినప్పుడు ఏ విధంగా ఫిర్యాదు చేయాలి, ఆర్బీఐ అంబుడ్స్‌మన్ సేవలను ఎలా పొందాలి అనే విషయాలను వివరించారు.?నగదు రహిత లావాదేవీల వల్ల కలిగే ప్రయోజనాలు మరియు సైబర్ భద్రతా చిట్కాలను పోలీసు సిబ్బందికి ప్రాక్టికల్‌గా వివరించారు.?ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్, వెంకటరమణ, ఆర్బీఐ అధికారులు, ఆర్బీఐ ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ మేనేజర్ సత్యజిత్ ఘోష్, మేనేజర్ ఖాదర్ హుస్సేన్, వెంకటరమణ, కమిషనరేటుకు చెందిన ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తాను చదువుకున్న పాఠశాలకు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను అందజేసిన ప్రెస్‌క్లబ్ మేనేజర్ లక్ష్మీ రాంచందర్








గ్రామీణ ప్రాంత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కొంత ఆసరాగా ఉండాలనే ఉద్దేశంతో తన సొంత గ్రామం తను చదువుకున్న పాఠశాల అయిన మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ మేనేజర్ లక్ష్మీ రామచందర్ తన తల్లిదండ్రులు శామమ్మ నరహరి జ్ఞాపకార్థం. ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను పాఠశాలకు అందజేసి ఈరోజుప్రారంభించారు..అనంతరం పాఠశాలలో చదువుకుంటున్న 152 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందచేశారు...భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి తన సహకారం అందిస్తానని హైదారాబాద్ ప్రెస్ క్లబ్ మేనేజర్ లక్ష్మీ రామచందర్ పేర్కొన్నాడు.పాఠశాలలో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు లక్ష్మీ రామచందర్ కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిలుక నగరాజు, ఉప సర్పంచ్ మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, గ్రామ ప్రజలు మరియు విద్యార్థులు.

## మహావతార్ నరసింహ సినిమాను తిలకించిన హంసిని- ధార్మిక లిటిల్ జీనియస్ పాఠశాల విద్యార్థులు




**వేములవాడ ప్రజాబలం దినపత్రిక డిసెంబర్ -23**వేములవాడ పట్టణంలోని హంసిని- థార్మిక లిటిల్ జీనియస్ పాఠశాలలో విద్యార్థులకు రెండు రోజులు అనగా సోమ,మంగళవారం పాఠశాల సెమినార్ హాల్లో మహావతార్ నరసింహ సినిమాని వీక్షించరు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నరాల సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మన పూర్వ సనాతన ధర్మం గురించి అవగాహన కల్పించడానికి మహావతార్ నరసింహ సినిమాను చూపించామని తద్వారా పిల్లల్లో మానసిక ఒత్తిడి నుండి దూరమవుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## యువ నాయకుడు హుస్సేన్ కు సన్మానం



రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 23 డిసెంబర్ 2025మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ సహకారముతో, యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్ ఆద్వర్యంలో యువజన విభాగపు నాయకులు భాను చందర్, శ్రీనివాస్, మహేశ్ యాదవ్, తిరుపతి, ప్రశాంత్ తదితరులు మర్యాద పూర్వకంగా మాజీ మంత్రి ప్రస్తుత సిద్దిపేట శాసన సభ్యుడు తన్నీర్ హరీష్ రావును కలువడం జరిగినది. తత్ సందర్భముగా భారత రాష్ట్ర సమితి పార్టీ యువ నాయకుడు హుస్సేన్ ఈ మధ్య కాలంలో జరిగిన దేవరకద్ర నియోజక నియోజకవర్గం అడ్డకుల మండలం ముత్యాలం పల్లి గ్రామ 4 వార్డు సభ్యునిగా గెలుపొందడం తత్ పర్యంతం ప్రామాణ స్వీకారం చేసిన సందర్భముగా అతన్ని దుశ్శాలువా కప్పి సన్మానించడం జరిగినది.

## బి.ఆర్.ఎస్ కు ఆకర్షితులై చేరిన ఐ.టీ ప్రొఫెషనల్స్



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 23 డిసెంబర్ 2025**మంగళవారం రోజున రాజేంద్రనగర్ భారత రాష్ట్ర సమితి పార్టీ ఇంచార్జ్ రాష్ట యువ నాయకుడు కార్తీక్ రెడ్డి సూచన మేరకు మాజీ కౌన్సిలర్ నవీన్ కుమార్ మరియు మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో అల్కాపూర్ టౌన్షిప్ కు చెందిన ఐటీ నిపుణులు మరియు మార్నింగ్ రాగా అపార్ట్మెంట్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులు వెంకట్ చెక్కిలం మరియు నాగరాజు భారత రాష్ట్ర సమితి పార్టీ పట్ల ఆకర్షితులై మాజీ మంత్రి మరియు ప్రస్తుత సిద్దిపేట్ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు సమక్షంలో, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అన్ని వర్గాల వారు ముందుకు రావాలని ముఖ్యంగా ఐటీ రంగం వారు ముందుకు వచ్చి అన్ని రంగాల్లో విఫలమైన తెలంగాణ రాష్ట్ర సర్వభ్రష్ట ప్రభుత్వాన్ని ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, యువత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోంట్ ఫోర్ట్ హైస్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు




**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 23 (ప్రజాబలం)**
ఖమ్మం స్థానిక మోంట్ ఫోర్ట్ హైస్కూల్లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా జరుపుకునే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకి పరమ పవిత్రమైందని క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్ని మతాల సారాంశం ప్రేమను పంచడం శాంతిని పరిరక్షించడమేనన్నారు మంచి మనసుతో సేవ చేయటం ఎలాగో క్రీస్తు బోధనలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్ సి యం చర్చి ఫాదర్ ఆంటోనీ (ప్యారిస్ ప్రీస్ట్) పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ వైస్ ప్రిన్సిపాల్ జోష్ థామస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు పేరెంట్స్ పాల్గొన్నారు

# జిల్లా స్థాయి క్రీడల్లో మెరిసిన శ్రీ చైతన్య విద్యార్థులు




**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 23 (ప్రజాబలం)** ఖమ్మం స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్య విభాగం ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీలలో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు ఈ పోటీల్లో వాలీబాల్‌లో ద్వితీయ స్థానం కబడ్డీలో తృతీయ స్థానం 400 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం లాంగ్ జంప్‌లో తృతీయ





స్థానం సాధించి కళాశాలకే గర్వకారణమయ్యారు ఈ సందర్భంగా కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. సాయి గీతిక విజేతల వివరాలను వెల్లడిస్తూ, విద్యార్థుల అంకితభావం, క్రమశిక్షణ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో జిల్లా తరపున పాల్గొననున్నారని పేర్కొన్నారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపేలా సమగ్ర శిక్షణ సదుపాయాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు నిరంతరం క్రీడా శిక్షణ అందిస్తూ, వారిని మానసికంగా శారీరకంగా మరింత బలంగా తీర్చిదిద్దుతున్నాం అని ఈ శిక్షణ వారికి విజయాలు సాధించడం లో ఎంతో దోహదపడుతోంది అని తెలిపారు.విజేత విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు హరీష్ నవ్య లను ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీన్ డాక్టర్ వి సుదర్శన్, టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి డాక్టర్ చార్యులు సురేష్ అభినందనలు తెలిపారు

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 :** ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యాలయంలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.అనంతరం మండలంలోని దేవాపూర్ లో గల ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి రిజిస్టర్లు,తరగతి గదులు,వంటశాల, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని, గుత్తేదారుల సమన్వయంతో త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 : జిల్లాలో దాగి ఉన్న పర్యాటక అందాలను ఫోటోలు,వీడియోల రూపంలో పరిచయం చేసిన వారికి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భారీ నగదు బహుమతులు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో కల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంతరెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం c100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణc పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో ఇప్పటివరకు ప్రాచుర్యం పొందని పర్యాటక ప్రాంతాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ పోటీ నిర్వహించబడుతుందని,ప్రజలకు తెలియని జలపాతాలు,పురాతన దేవాలయాలు,ట్రెక్కింగ్ పాయింట్లు వంటి 100 కొత్త గమ్యస్థానాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి, వన్యప్రాణులు,కళాసంస్కృతి,వారసత్వం, జలాశయాలు, వంటకాలు,గ్రామీణ జీవనం,రిసార్ట్స్, ఆధ్యాత్మిక ప్రాంతాలు, సాహస పర్యటనలు వంటి అంశాలపై ఫోటోలు, వీడియోలు పంపవచ్చని తెలిపారు. ఎంచుకున్న ప్రదేశానికి సంబంధించి 3 మంచి ఫోటోలు,గరిష్టంగా 50 సెకన్ల నిడివి గల వీడియో,ఆ ప్రదేశానికి రవాణా,బస,బడ్జెట్ వివరాలతో కూడిన 100 పదాల సమాచారాన్ని పోస్టర్ లో పేర్కొన్న గూగుల్ ఫామ్ / సోషల్ మీడియా ఎకౌంట్లకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు.ఉత్తమ ఎంట్రీలకు మొదటి బహుమతిగా 50 వేల రూపాయలు,ద్వితీయ బహుమతిగా 30 వేల రూపాయలు, తృతీయ బహుమతిగా 20వేల రూపాయలు అందించడం జరుగుతుందని,10 మందికి హరిత టల్స్ లో 2 రోజులు/ 1 రాత్రి ఉచిత వసతి కన్సోలేషన్ బహుమతులుగా అందజేస్తారని తెలిపారు.ఆసక్తి ఉన్న వారు జనవరి 5వ తేదీ లోగా ఎంట్రీలు పంపించాలని, విజేతలను సంక్రాంతి కైట్ ఫెస్టివల్ సందర్భంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పరిశ్రమ సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది...

## టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సదాశివపేట పట్టణంలోని ఊబ చెరువులో మంగళవారం నాడు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి చేప పిల్లలను విడుదల చేశారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మత్స్య సహకార శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి,పరిశ్రమ పై ఆధార పడ్డ కులాల అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు,భవిష్యత్తులో మత్స్య పరిశ్రమ పై ఆధారపడ్డ కులాలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు,ఈ కార్యక్రమం లో ఊబ చెరువు సొసైటీ చైర్మెన్ హనుమంత్,నాయకులు శంకర్,సిడిసి చైర్మెన్ సదాశివపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, సదాశివపేట మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మండల కాంగ్రెస్ నాయకులు సిద్దన్న, పిల్లోడి విశ్వనాథ్, ఆశిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలుజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 23 :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి. సి. పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్,రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి.విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ పై పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని,ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారుల సంస్థ అధికారులు హైదరాబాదు-కరీంనగర్-చంద్రాపూర్ రహదారిపై రంబుల్ (స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, టోల్‌గేట్ వద్ద నిలిపి వున్న వాహనాలను తక్షణమే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు సెల్లార్ స్థలాలు కేవలం పార్కింగ్ కోసం మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని, నాళాలపై అనధికార నిర్మాణాలను వెంటనే తొలగించాలనీ, సంబంధిత భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 363 పక్కన ఉన్న అక్రమ టళ్లు, వ్యాపార కార్యకలాపాలను వెంటనే తొలగించాలని, విద్యుత్ శాఖ అధికారులు రహదారుల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని, మిషన్ భాగీరథ పైప్‌లైన్లు రహదారి అంచుల్లో పాతే ముందు ఆర్ బి శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. కూరగాయల వ్యాపారులు రోడ్లపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శ్రీరాంపూర్ బస్ స్టాండ్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు బస్ స్టాండ్ వెనుక భాగానికి మార్చాలని, బస్ స్టాండ్‌కు సంబంధించిన అటవీ అనుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మందమర్రి వంతెన వద్ద కూరగాయల వ్యాపారులు ఆక్రమించిన ప్రదేశాలను క్లియర్ చేయాలని, హైవేలకు వెళ్లే రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో లైసెన్సులు రద్దు అయిన వివరాలు,పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను ప్రతి వారం ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. జనవరి-2026 నెలలో రోడ్డు భద్రత ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, రహదారి నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన సంవత్సరం వస్తున్న సందర్భంలో వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలకు విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి పాండు అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే నే,విజయం





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 23 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం తుమ్మలపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి సర్పంచ్, గా పోటీ చేసిన అభ్యర్థి పాండు, పాండు అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే విజయం అని సభ ముఖంగా తెలియపరిచారు ప్రియతమ నాయకులు రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ మర్పల్లి మండల ప్రెసిడెంట్ తుమ్మల సురేష్ కుమార్ ను ఘనంగా సన్మానం చేసిన నవ యువకులు కాంగ్రెస్ పార్టీ వీర అభిమానులు ఘనంగా పెద్దలను సన్మానం చేసినట్టు తెలిపారు తుమ్మలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీదే విజయం గెలుపు ఓటమి సర్వ సాధారణం మనకు ఇది ఒక చక్కటి విజయానికి నాంది బాటలుగా స్వీకరించాలని ఏది ఏమైనా అంతా మనమంచికే అనుకోవాలి అని తెలిపారు మన గ్రామానికి అభివృద్ధి విషయంలో ఎలాంటి అంతరాయము ఉండదని 100 నువ్వు కోరిన పని తప్పకుండా ఈ గ్రామ అభివృద్ధి కోసం సహాయ సహకారాలు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి నుండి మన ప్రియతమ నాయకులు శాసనసభ్యులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీస్సులు తుమ్మలపల్లి పాండు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల పైన ఎల్లవేళలా ఉంటాయని మండల నాయకులు పెద్దలు తెలిపారు

# ఆటో డ్రైవర్లకు అండగా నిలిచిన బీఆర్ఎస్. ఆరోగ్య బీమా కార్డులు అందజేసిన చల్మెడ.







**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొన్న ప్రమాద బీమాతో కేటీఆర్ ముందడుగు వేస్తే, నేడు దానికి మరొక అడుగు వేస్తానంటూ చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆరోగ్య బీమా కార్డులు అందజేసి వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపారు. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న కోనరావుపేట, రుద్రంగి, చందుర్తి, వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్ మండలాలలో గల ఆటో డ్రైవర్ల సోదరులకు ఆరోగ్య భీమా కార్డులను మంగళవారం రోజున స్వయంగా చెల్మెడ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా అందజేశారు. వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రహదారిలో గల శ్రీనివాస కళ్యాణమండపంలో నిర్వహించిన ఆటో డ్రైవర్ సోదరులకు ఆత్మీయ భరోసా కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ గ్యారంటీలు అబద్ధపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చి ఆటో డ్రైవర్ల ఉపాధికి అడ్డుకట్ట వేసి, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం ఏర్పాటు చేసి వారి జీవనపాదిని అగమ్య గోచరంగ మార్చడంతో ఆటో డ్రైవర్లు తమ ఆటోలకు నెల నెల వాయిదాలు కట్టడానికి కూడా వారి కష్టం సరిపోకపోవడంతో వారి కష్టాన్ని చూసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గొప్ప ఆలోచనతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమాను ఉచితంగా పార్టీ తరఫున అందజేస్తారని తెలిపారు. ఇటీవల కేటీఆర్ తెలంగాణ భవన్లో ఆత్మీయ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించి పలు ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కార్డులను అందజేయడం జరిగిందని తెలిపారు. దీనికి మరింత తోడ్పాటు అందించడమే కాకుండా నియోజకవర్గం లోని ఆటో డ్రైవర్ సోదరుల ఆరోగ్యం బాగుండాలని దృఢ సంకల్పంతో వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, కరీంనగర్లోని చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ ద్వారా ఆటో డ్రైవర్లకు జనరల్ హెల్త్ ఇన్సూరెన్స్ అందించి వారికి ఆరోగ్య భీమాని చేసి ఆత్మీయ భరోసా పేరిట డ్రైవర్ సోదరులతో కార్యక్రమాలు నిర్వహించి అట్టి కార్డులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ నాకు ఇద్దరు బిడ్డలు చిన్నప్పుడు వాళ్లను ఒక ఆటోలో స్కూల్కు పంపించే వాడినని, అప్పుడు ఆటో డ్రైవర్ ఎంతో విశ్వాసంతో నా బిడ్డలను పాఠశాల వరకు పంపించి మళ్ళీ తిరిగి తీసుకొచ్చేవారు. ఆటో డ్రైవర్ అంటేనే విశ్వాసనీయతతో కూడిన వ్యక్తిగా, మన కుటుంబ సభ్యుడిగా, ఉన్న గొప్ప వ్యక్తి అని అన్నారు. వారికి నా వంతుగా ఆరోగ్య భీమా అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అలాగే వేములవాడ రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఒక గైడ్ గా వ్యవహరించి వారిని సురక్షితంగా రాజన్న ఆలయం వరకు తీసుకొచ్చే వ్యక్తి ఆటో డ్రైవర్ సోదరుడని, అలాగే భక్తులు ఆటోలో ప్రయాణం చేసే సమయంలో నగదు కానీ, సెల్ ఫోన్లు గాని, ఇతర సామాన్లు ఏదైనా మర్చిపోతే వారికి తిరిగి ఇచ్చి వారి నిజాయితీని కూడా చాటుకున్న ఘనత మన వేములవాడ ఆటోవాలలు అని చెప్పవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ్ ఆటో యూనియన్ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్, జిల్లా అధ్యక్షులు ఆలే శ్రీనివాస్, బి ఆర్ టి యు అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్, ఏనుగు మనోహర్ రెడ్డి, వేములవాడ పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, రామతీర్థపు రాజు, నిమిశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, నరాల శేఖర్, జోగిని శంకర్, మండలాధ్యక్షులు గోస్కుల రవి, మల్యాల దేవయ్య, నీలం శేఖర్, కొండ కనకయ్య, వాసల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ స్తంభంపల్లి బ్రిడ్జి పనులు వెంటనే పునరుద్ధరించాలి. సిపిఎం పార్టీ డిమాండ్.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నుండి బోయినపల్లి మండలం వెళ్లే మార్గమధ్యలో గల గంజి వాగు పై ఆగిపోయిన బ్రిడ్జి పనులను వెంటనే చేపట్టాలని, కాంట్రాక్టర్ చేసిన తప్పిదానికి, సామాన్య ప్రజానీకాన్ని మరియు ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం అనేది ఏమాత్రం కూడా ఈ ప్రభుత్వానికి మరియు వేములవాడ, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యేలకు సమంజసమైన విషయం కాదని సిపిఎం పార్టీ తెలియజేసింది. ఇట్టి బ్రిడ్జిని యుద్ధ ప్రాతిపదికన పునర్నిర్మాణ పనులు చేపట్టకపోతే పెద్ద ఎత్తున ప్రజలను కూడగట్టుకొని ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేస్తూ, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ప్రయాణికులను ఇబ్బంది పెట్టకుండా బ్రిడ్జి పునర్నిర్మాణం వెంటనే చేపట్టాలని బోయినపల్లి మండల సిపిఎం పార్టీ శాఖ పత్రిక ముఖంగా డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రామాచారి అశోక్, మరియు మండల సిపిఎం నాయకులు కుడుకల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## హంసిని, ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్లో మహావతార్ మూవీ షో.







**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ హంసిని, ధార్మిక లిటిల్ జీనియస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా చలనచిత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలనచిత్రాన్ని రెండు రోజులపాటు సోమవారం మరియు మంగళవారం రోజున విద్యార్థులకు ప్రదర్శించారు. స్కూల్ ఆవరణలోని సెమినార్ హాల్లో అన్ని హంగులతో ప్రముఖ చిత్రం మహావతార నరసింహ ను విద్యార్థిని, విద్యార్థుల కోసం ప్రదర్శించారు. ఈ చలనచిత్ర ప్రదర్శనను పిల్లలు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా వీక్షించారు. ఈ సందర్భంగా స్కూల్స్ కరస్పాండెంట్ నరాల సంతోష్ మాట్లాడుతూ చలనచిత్రం ప్రదర్శన వల్ల పిల్లలందరూ రిలాక్స్ అయ్యారని తెలిపారు. క్రమం తప్పకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లలలో మానసిక ఒత్తిడి తగ్గి, ప్రశాంతంగా ఉండి చదువుపై మరింత శ్రద్ధ చూపుతారని ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజు పిల్లలకు అన్నింటికన్నా ఉత్తమమైన విద్యతో పాటు వినోదం అందించాలనే ఏకైక లక్ష్యంతో పాఠశాల యజమాన్యం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల పోరుబాట, బకాయిలు చెల్లించాలి.

18 వేతనం ఇవ్వాలి. హనుమాజీపేట పి హెచ్ సి వద్ద భారీ ధర్నా.

కుష్టు వ్యాధి సర్వేలు మేము చేస్తాం సన్మానాలు మీకా.

అదనపు పారితోషకం చెల్లించకపోవడం పై ఆశా కార్యకర్తల ఆగ్రహం.

హామీలు అమలు చేయాలి, ఆశాలను ఆదుకోవాలి.

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి, సెలవులు ప్రకటించాలి.

హనుమాజీపేటలో గలమెత్తిన ఆశా కార్యకర్తలు.






**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున వేములవాడ రూరల్ మండల పరిధిలోని హనుమాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. వేములవాడ పట్టణముతో పాటు రూరల్ మరియు అర్బన్ ప్రాంతాలకు చెందిన సుమారు 60 మంది ఆశా కార్యకర్తలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డిసెంబర్ నెలలో నిర్వహించే కుష్టు వ్యాధి సర్వేకు సంబంధించి అదనపు పారితోషికంపై అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం పై ఆశా కార్యకర్తలు తమ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలుగా కుష్టు వ్యాధి సర్వేలు, పల్స్ పోలియో కార్యక్రమాలు, స్థానిక ఎన్నికల విధులకు సంబంధించిన బకాయిలు నేటి వరకు చెల్లించలేదని ఆశా కార్యకర్తలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఆశా కార్యకర్తలకు 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, పిఎఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో సర్వేల విషయంలో ఆశా వర్కర్లు గందరగోళానికి గురి అవుతున్నారని, అదనపు డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం తమను మోసం చేస్తుందని వారు విమర్శించారు. వీటితోపాటు 2021 నాటి పి ఆర్ సి ఏరియల్స్ విడుదల చేయాలని, ఏఎన్ఎం శిక్షణ పొందిన వారికి పదోన్నతులు కల్పించాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం 50 లక్షల రూపాయల బీమా మరియు ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని ఆశా వర్కర్లు కోరారు. ఆదివారాలు, పండుగ రోజులలో సెలవులు ప్రకటించాలని, పనిభారం తగ్గించి ఆస్పత్రుల్లో ప్రత్యేక రెస్టు రూమ్ లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో మరియు గత సమ్మె సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, లేనిపక్షంలో తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆశా కార్యకర్తలు హెచ్చరించారు.

## పట్లూర్ దేశానికి అన్నం పెట్టే రైతన్నకు వందనం మాజీ ఎంపిటిసి రాజు, రాకేష్





వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 23 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లిమండలం పట్లూర్ అన్నదాత లందరికీ అంతర్జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియపరుస్తున్నానని మాజీ,ఎంపిటిసి రాజు, తెలిపారు నేలను దైవంగా భావించేవాడు పంటను ప్రాణంగా ప్రేమించేవాడు సేద్యాన్ని ఎరువుగా మార్చేవాడు అందరి అక్కెరలు తీర్చేవాడు మన రైతు దేశానికి వెన్నుముక ప్రపంచంలోనే మోసపోవడం తప్ప మోసం చేయడం రాని ఒకే ఒక వ్యక్తి రైతు వ్యాయామం పెరిగిన సాయం మరువని వాడు పొలంలో నడుము వంచి దేశానికి వెన్నుముకగా నిలిచేవాడు రైతు అందుకే జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క రైతన్నకు మా పట్లూరు గ్రామం నుండి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎంపిటిసి రాజు వీర శైవ సంగం సభ్యులు చాట్ల రాకేష్ తెలిపారు

## ఆధునిక వ్యవసాయంతోనే అధిక దిగుబడులు

రాయచోటి, ఫిబ్రవరి 23: ఆధునిక పద్ధతులతో వ్యవసాయం సాగిస్తే అధిక దిగుబడులు వస్తాయని సంభే పల్లె మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ తెలిపారు .మంగళవారం సంబేపల్లి గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ స్రవంతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. సంబేపల్లి సమీపంలో సాగుచేసిన ఉలవ పంటను వ్యవసాయ అధికారులు పరిశీలించారు .ఈ సందర్భంగా రైతులకు ఏవో కిషోర్ నాయక్ పలు సూచనలను, సలహాలను అందించారు .ఈ ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగా సాగు కాకపోవడం దురదృష్టకరమన్నారు. సీజన్ ప్రారంభంలో వర్షాలు లేకపోవడంతో మండల వ్యాప్తంగా కేవలం 30 శాతం మాత్రమే పంటలు సాగుకు నోచుకున్నాయని తెలిపారు. వేరుశనగ ,కంది, అలసంద, అనప ఉలవ పంటలలో అరకొరగా వచ్చిన దిగుబడులు గత నెలలో కురిసిన వర్షపు జల్లులకు పూత పిందె రాలిపోయి దిగుబడులు కూడా అంతంత మాత్రమే వచ్చాయని వివరించారు .అయితే ఇటీవల కురిసిన వర్షాలకు బోర్లలోను,, చెరువులు ,కుంటల్లో నీటి మట్టాలు పెరగడంతో ఈ రబీ సీజన్ లో పంటలు విస్తీర్ణం పెరగవచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com